Reg No. 1118

విడిపత్రిక ఒకఅణా.

యునైటెడ్ కెమికల్ డైమండ్ వర్క్స్.
ప్యాక్టరీ మధురరోడు తిరుచినాపల్లి
కార్యాలయము 129 పెద్దబజారు తిరుచినాపల్లి.
చంద్రా క్వాలిటి వజ్రములు
ఆచరణములకు ప్రసిద్ధి చెందినవి
నమ్మకమైన వీకరాట్టు
అన్నిళ్ళలో పరాయివ్యాపారులవద్ద దొరకును
మేనేజరు R. శ్రీరాములు శెట్టి
M.S. కృష్ణమూర్తి శెట్టి
ప్రయిటర్స్ N. ఆదినారాయణ శెట్టి
N. రంగరాజులు నాయుడు

ఆంధ్రపత్రిక

316204

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, SATURDAY, 19-8-1944 No 113

బాపాలాల్ అండ్ కో.,
శ్రేష్ఠమయిన వజ్రములు
చాల తక్కువధరలకు లభించు స్థలము.
రామకోటి బిల్డింగ్సు, రత్తన్‌బజార్, మదరాసు.

గాంధిజీ సూచనలు : రాజప్రతినిధి నిరాకరణ

'యుద్ధకాలంలో జాతీయప్రభుత్వస్థాపన వీలుపడదు'

'అధికారం వదలుకోటానికి ప్రభుత్వం ఇష్టపడుట లేదు'

నైతికంగా, స్వశక్తివల్ల భారతీయులే దానిని సాధించాలి

రాజప్రతినిధి లేఖపై గాంధిజీ అభిప్రాయం

సేవాగ్రాం, ఆగస్టు 18 : "వైస్రాయి కోర్కెలను పాటించి తదనుగుణంగా ప్రవర్తించడానికి నా శాయశక్తులా ప్రయత్నించడానికి నా శాయశక్తులా ప్రయత్నించేశానే విషయాన్ని వైస్రాయికీ, నాకూ మధ్యజరిగిన ఈ ఉత్తర ప్రత్యుత్తరాలే తెలియచేస్తున్నవి." అని గాంధీజీ వైస్రాయి సమాధానాన్ని గురించి అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలియజేశారు.

మహాత్ముడు ఇంకా ఇలాకూడా తెలియజేశాడు:

"ప్రజాసహాయాన్ని పొందే ఉద్దేశం బ్రిటిషుప్రభుత్వంవారికి లేదని ప్రభుత్వం అందజేసిన ఈ తుది సమాధానం వల్లనే స్పష్టంగా తేలిపోతున్నది. కాంగ్రెస్ కోర్కెను దాదాపు వివిధ రాజకీయ పక్షాలవారు ఆమోదించారు కాబట్టి నేను ఒక్క కాంగ్రెస్ అభిప్రాయాన్ని మాత్రమే చెప్పడంలేదు. యుద్ధంలో విజయం సాధించడానికి సంబంధించిన తరవరకు ప్రభుత్వంవారికి ప్రజల సహాయం అక్కరలేదనేస్పష్టపడుతున్నది. నైతికసహాయంపట్ల ప్రభుత్వం అయిష్టతను కనబరచుతున్నది.

వైస్రాయి చెప్పినమాటల సారాంశమేమిటంటే: వివిధ ప్రముఖ రాజకీయపక్షాలవారూ భావి రాజ్యాంగ విధానంపట్ల ఏకాభిప్రాయానికి వస్తేనే, బ్రిటిషు ప్రభుత్వానికీ, ప్రధాన రాజకీయపక్షాలకూ మధ్య ఏకీభావం కుదిరితేనే తప్ప, ప్రస్తుత రాజ్యాంగ విధానంలో మార్పు ప్రవేశపెట్టడానికి వీల్లేదనే. అప్పటివరకు ఈ ప్రభుత్వమే పరిపాలన సాగిస్తూ వుండవలసిందే నన్నమాట.

ప్రభుత్వ సమాధానంలో ఉదహరించిన పక్షాలపేర్లు కేవలం ఉదాహరణ పూర్వకంగా చెప్పినవి మాత్రమే ఎప్పటికప్పుడు తగిన అదనురాగానే గారడివాడిసంచిలో నుంచి విచిత్ర వస్తుజాలం బయటికి వచ్చినట్లుగా కొత్త కొత్త పేర్లు పుట్టుకవస్తూ ఉంటానే నిస్సందేహంగా చెబుతున్నాను. బ్రిటిషు ప్రభుత్వంవారు ఎప్పుడువీరంగా తమఅధికారాన్ని వదలుకోడానికి ఇష్టపడతారో ఎవరికి తెలుసు?

నలభైకోట్లమంది భారతీయులు తమకై తాము బలానికి సంసిద్ధపడితేతప్ప, బ్రిటిషుప్రభుత్వం అధికారాన్ని ప్రజలపరం చేయదని స్పష్టపడుతున్నది. కేవలం నైతికబల సంపదద్వారానే భారతీయులు అధికారాన్ని కైవసం చేసుకోగలరనే అంశంపట్ల నాకున్నవిశ్వాసం ఎన్నటికీ సడలిపోదు.

ఈ లోపుగా ఆహార సమస్య పరిష్కారం జరగవలసి వున్నది నేను సూచించిన జాతీయ ప్రభుత్వం వంటిదే ఈ సమస్యను సక్రమంగా పరిష్కరించ గలుగుతుంది. ఇతర విధములైన పరిష్కారాలు ఏవైనప్పటికీ నిష్ప్రయోజనమైనవే. ఈ క్లిష్ట సమయంలో క్వాయిదే ఆజాంగారు అస్వస్థులు కావడమూ, స్వస్థులయ్యేంతటివరకూ నన్ను వారు చూడజాలరని వైద్యులు సలహాయిచ్చి వుండటమూ చాలా విచారకరమైన విషయం. వగ్గావుభయులమధ్య హృదయపూర్వకమైన సమాధానం కుదిరినట్లయితే, రాజప్రతినిధి ఉత్తరం ద్వారా ప్రకటించబడిన బ్రిటిషుప్రభుత్వం యొక్క సదేమిశాతత్వం కొంత సడలివచ్చును. క్వాయిదే ఆజాంగారు త్వరలో స్వస్థతగాంచి నన్ను చూడగలుగుతారనీ, క్రమమైన పరిష్కారాన్ని సాధించేటట్టు భగవంతుడు మా హృదయాల్లో అధివసించి సహాయపడవలెననీ మానవం యాచన్మ్యాది మీ ప్రార్థన చేయవలెను.

ఈ వోడంబడిక ఎవరికైతే వర్తిస్తుందో వారందరియొక్క హక్కులను పురస్కరించునట్టిగాని, సంకుచితపరచునట్టిగాని రాజీ పరతులకు కట్టుబడమని నేను అభ్యర్థిస్తున్నాను. రాజాజీ సూచనలలో లోపములున్నయెడల వానిని సవరించ వీలగును. అట్టి లోపాలున్నట్టు అనేకమంది సిక్కు, హిందూ మిత్రులు నాకు సూచించి వున్నారు. ఏ పరిష్కారం గాని సక్రమమైనదై భారతవర్షంలోని యావన్మంది ప్రజలకూ అంగీకార యోగ్యమైతేనే గాని చిరకాలం మనలేదు.

గాంధి-వేవెల్ లేఖలు

గతమాసం న్యూస్‌క్రానికల్ విలేఖరి గెల్డర్ ద్వారా గావించిన సూచనలపై గాంధిజీ, రాజప్రతినిధులమధ్య ఉత్తర ప్రత్యుత్తరములు జరిగినవి. నిన్నటిదినం ప్రభుత్వంవారు ఈ లేఖలను ప్రకటించిరి.

"బ్రిటిష్ ప్రభుత్వంవారు పరిష్కారాన్నీ కాంక్షించేయెడల ఉత్తరప్రత్యుత్తరాలకు బదులు సమరసమైన మిత్రసంభాషణలు సాగించాలి. కాని, నేను మీచేతుల్లోవున్నాను. గౌరవప్రదమైన పరిష్కారానికి ఏమాత్రం ఆశవున్నంతసేపూ, నేను మీరలుపు తట్టుకూనే ఉంటాను."

అని గాంధిజీ జూలై 27 వ తేదీన రాజప్రతినిధికి వ్రాసిన జాబులో తెలియజేసినాడు.

ఇందుకు రాజప్రతినిధి ఆగస్టు 15 వ తేదీన సమాధానం వ్రాస్తూ ఇలా తెలియజేసినారు:

"భారతసమస్య పరిష్కారంకావాలని బ్రిటిష్‌ప్రభుత్వం ఆతురపడుతూనేవుంది....1942లో క్రిప్స్ ప్రతిపాదనల సందర్భంలో మౌలానా అబుల్‌కలాం ఆజాద్‌గారు గావించిన సూచనలూ, ఇప్పుడు మీరుచేసిన సూచనలూ ఇంచుమించు ఒకేమాదిరిగా వున్నాయి. అప్పుడు ఆసూచనలను ఎందుకు నిరాకరించామో ఇప్పుడూ ఆకారణంమీదనే మీసూచనలను నిరాకరించవలసివస్తుంది.

"యుద్ధం ముగియకముందే రాజ్యాంగచట్టంలో మార్పుచేయడం అసంభవం. అట్టిమార్పు జరిగితే గాని కేంద్రసభకు బాధ్యతగల జాతీయ ప్రభుత్వమును ఏర్పాటుచేయుట వీలు గాదు.

"ఈ పరిస్థితులలో మీరు గావించిన సూచనలపై సర్వించుట నిరుపయోగం అనే విషయం స్పష్టమే.

[లేఖల పూర్తిపాఠం 3 వ పేజీలో]

ఏ. ఆర్. పి. శాఖ ఎత్తివేస్తున్నారు

ఢిల్లీ, ఆగస్టు 17 : ఇటీవల కొలది దినములు నుండియు సివిలు డిఫెన్సుశాఖలోని సిబ్బందిని తొలగిస్తున్నారు. ఏ. ఆర్. పి. ట్రెయినింగు స్కూళ్లను యెత్తివేస్తున్నారు. ఏ. ఆర్. పి. మోటారుకారులు వగైరా శకటములను అమ్మివేస్తున్నారు. ఏ. ఆర్. పి. శాఖను యీ దేశంలో కట్టుదిట్టం చేసే నిమిత్తమై ఇంగ్లాండునుండి రప్పించిన కొందరు ప్రవీణులను తిరిగి ఇంగ్లాండుకు పంపివేస్తున్నారు.

సివిలు డిఫెన్సుకు సంబంధించిన డాక్టరులను నర్సులనుకూడా అనవసరమని తొలగించుటకు ఆలోచిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయము త్వరలోనే ప్రకటింపబడును.

(స్వ. వి.)

అధికారుల విపరీతధోరణి

(గాంధి-జిన్నా వోడంబడిక) ప్రయోజనంలేదు

న్యూఢిల్లీ, ఆగస్టు 17 : గాంధి జిన్నాలకు ఒడంబడిక కుదిరినయెడల దానిని హిందూమహమ్మదీయ ఒడంబడికగా భావింప వీలులేదని యిచ్చట అత్యున్నత శ్రేణులకు చేరినవారు చెప్పుచున్నారు. గాంధిగారికిని జిన్నాగారికిని ఒడంబడిక కుదిరినయెడల అధికారమును భారతీయుల హస్తగతంచేయు బ్రిటిషువారు రంగీకరింతురా యను ప్రశ్నకు సమాధానముగా వారు గత ఫిబ్రవరిలో వేవెలు ప్రభువు రెండు భారతశాసనసభల సమష్టి సభలో గావించి యుండిన ఉపన్యాసమును ఉదహరించుచున్నారు." ఈ దేశప్రభుత్వమును నూతన రాజ్యాంగవిధాము ననుసరించి నిర్వహింప వీలుపరకు నది బ్రిటిషువారి యొక్కయు, భారతీయుల యొక్కయు సమష్టి వ్యవహారముగా నుండవలెను.' అని వేవెలుప్రభువు చెప్పియుండెను.

ఈ విధానం మంకను నిలిచి యేయున్నది ఇంకనూతన రాజ్యాంగవిధాన విషయమున వేవెలు యిట్లు చెప్పియుండెను: "రాజ్యాంగసమస్యను పరిష్కరించునప్పుడు ఈ యుద్ధములో మనకు విశ్వాసముతో సహాయము చేసినవారి క్షేమమును, మనతో కలిసి పని చేసిన సైనికుల క్షేమమును వాగ్దానముల మూలకముగా మనము కట్టుబడియున్న సంస్థానాధీశ్వరుల యొక్కయు, సంస్థాన ప్రజలయొక్కయు క్షేమమును, మనము న్యాయము చేయుదుమని నమ్ముచున్న మైనారిటీల క్షేమమును సంపూర్ణముగా పరిగణింపకృతనిశ్చయులమై యున్నాము ఈ మరతుకు లోబడియే అధికారమును భారతీయుల హస్తగతముచేయు బ్రిటను వాంఛించుచున్నది."

గాంధి-జిన్నా సంభాషణలు జయప్రదమగుట దుర్ఘటమని యిచ్చట భావించుచున్నారు. అధవా జయప్రదమైనను అందువల్ల జాతీయ ప్రభుత్వ ఏర్పడజాలదు. గాంధిగారు వేవెలుప్రభువుతో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుచున్నారనియు, రాజప్రతినిధిని ఇంటర్వ్యూ చేయవిచ్చవలెనని మూడవసారి కోరెననియు, యీ కోర్కెకుసూచ ప్రతికూలమగు ప్రత్యుత్తరము వచ్చెననియు వార్తలవల్ల తెలియుచున్నది. యెట్టి నిర్మాణాత్మకమగు సూచనల చర్చకును గాంధిగారి సూచనలు ప్రాతిపదికగా నుండజాలవని కామన్సులో ఎమెరీగారు చెప్పియే యుండిరి. ఈ విషయమునుగూడ శాసనసభలో వేవెలుప్రభువు ప్రకటించిన కార్యవిధానము నిలిచియున్నది. అదియేదన, కాంగ్రెసువారు ఆగస్టు తీర్మానమును ఉపసంహరించుకొని, రాజ్యాంగ నిర్మాణముతో సహా ముందు నిర్వహింపవలసిన గొప్ప కార్యములలో తోడ్పడ నిష్టపడవలెను.

గాంధి - జిన్నా సమావేశం వాయిదా పడింది

గాంధీ-జిన్నా రాజీపరతులు

షేక్ అబ్దుల్ మజీదు ఉజ్జాయింపు

కరాచి, ఆగస్టు 17 : నిన్న మొన్నటి వరకూ అఖిలభారత ముస్లిలీగు నాయకులలో ఒకడుగా ఉండిన షేక్ అబ్దుల్ మజీదుగారు ఒక ప్రకటన చేస్తూ, గాంధీ-జిన్నా రాజీ పరిష్కారంలో బహుశా ఈ క్రింది మరతు లుండవచ్చునని ఉజ్జాయింపు కట్టుతున్నారు:

(1) స్వయం నిర్ణయానికి ముస్లిము మెజారిటీవున్న రాష్ట్రాలకు గల హక్కులను గుర్తించుట. (2) కాంగ్రెసు నాయకులను విడుదల చేయవలెనని ఉభయులూ సమష్టిగా కోరుట. (3) యుద్ధమెంతవరకు ఉంటుందో అంతవరకున్నూ, అటుతరువాతకూడా కొత్తఎన్నికలు జరిగి ఇండియన్ యూనియను రాజ్యాంగమునకును, ముస్లిం మెజారిటీవున్న ప్రాంతాలలోని వోటర్ల అభిప్రాయాలు దానికి సమ్మతించే వరకున్నూ కూడా ప్రభుత్వాధికారాన్ని బ్రిటిషువారి చేతుల నుంచి తప్పించి ఒక కేంద్ర సంయుక్త మంత్రివర్గ పరంచేయవలెనని కోరుట. (4) రాష్ట్రాలలో కాంగ్రెసులీగు మిశ్ర ప్రభుత్వాలను స్థాపించుట. (5) కాంగ్రెసులీగు సమ్మేళనకమున్న, సాహచర్యాన్నిన్ను సంబంధించిన ముఖ్యసమస్యలను పరిశీలించడానికై సమష్టి కమిషన్లను, సమష్టి కమిటీలను యేర్పాటుచేయుట. (6) అవసరమైతే ఇంగ్లాండుకు, అమెరికాకు కూడా ఒక సమష్టి రాయభారవర్గాన్ని పంపుట.

రాధాకుముద ముఖర్జీగారి ప్రకటన

లక్నో, ఆగస్టు 17 : "సాంఘిక సమస్య అనునది ఒక నామకార్థమైన విషయం అస్వల్పాన్ని పట్టుకొని దేశవిభజనను, దానిని ముక్కచెక్కలుగాఖండించుటనూ చేసి ఆ మాత్రాలమీద కొత్త చరిత్రను నిర్మించడానికి వీలు లేదు" అంటూ, లక్నో యూనివర్శిటీలో చారిత్రిక శాఖకు ప్రధానిగానున్న రా॥ రాధాకుముద ముఖర్జీగారు పత్రికలకు ఒక ప్రకటన విడుదలచేసినారు. అందులో ఇంకా యిట్లున్నది: "మన భారతదేశంలో, దాని అవలు వ్యాపకు భంగం కేవలం డానే, రాష్ట్రాలపునర్నిర్మాణం చేయడానికి బోలెడంత వీలున్నది. అందులో కొన్ని రాష్ట్రాలు స్వతంత్ర సృష్టిగా ఉంటున్నవి. బరిస్సావలెనో, రాయన్న ఆంధ్రరాష్ట్రంవలెనో, ఇరుగు పొరుగు రాష్ట్రాలలోని బెంగాలీభాషమాట్లాడు ప్రాంతాలవన్నిటినీ యథావిధిగా తనలోకలుపుకొన్న విశాలబంగరాష్ట్రంవలెనో భాషాప్రయుక్త పద్ధతులవంటి సహజమైన పద్ధతులమీద వాటిని తిరగతోడి పునర్నిర్మాణం చేయవలసియున్నది. అయితే ఆ రాష్ట్రాలన్నీ స్వయంపోషకములుగా ఉంటేనే మాటే నేను చెప్పుతున్నది."

లీగ్ అధ్యక్షుని అస్వస్థత

బొంబయిలో సంప్రతింపుల సమయంలో బహిరంగసభలనిషేధం!

బొంబాయి, ఆగస్టు 17 : ఈనెల 19-వ తేదినాడు జరుగవలసియుండిన గాంధీ-జిన్నా సమావేశం జిన్నాగారికి అకస్మాత్తుగా జబ్బుచేయడంవల్ల వాయిదా వేయవలసి వచ్చింది. జిన్నాగారు ఈ రోజున గాంధీమహాత్మునికి ఈ విధంగా ఒక తంతివార్త పంపిరి: "మన సమావేశానికి వాయిదా వేయవలసి వచ్చినందుకు చాలా చాలా విచారిస్తున్నాను. నేను తలవని తటంపుగా జ్వరపడ్డాను. శనివారంనాడు మీతో సమావేశంలో పాల్గొనడానికి సాధ్యపడదని డాక్టర్లు చెప్పుతున్నారు. ఈ జ్వరంనుంచి తిరిగి పూర్తిగా కోలుకొన్న వెంటనే, మన సమావేశానికి అనుకూలమైన తేదీని తెలియపరుస్తాను."

త్వరలో చర్చిల్-రూజువెల్టు సమావేశం

పసిఫిక్‌వ్యూహంగూర్చి సంప్రదింపులు

వాషింగ్టన్, ఆగస్టు 17 : 15 వేల మైళ్ల పెసిఫిక్ పర్యటనానంతరము నేడు ప్రెసిడెంటు రూజువెల్టు శ్వేతభవనమునకు తిరిగి వచ్చెను. శత్రుదేశముల సరిహద్దుల కీవలనే ప్రతిఘటన శిథిలమైనప్పటికి మిత్రమండలి సైనికులు లోపలికి జొరబడి జర్మనీని జపానును ఆక్రమించెదరని పత్రికా ప్రతినిధులసభలో ప్రెసిడెంటు రూజువెల్టు చెప్పెను. మరియొక గొప్ప వ్యూహము పన్ను విషయమై ఆలోచించుటకు ముందు చర్చిల్-రూజువెల్టు సమావేశములు జరగునని, ప్రెసిడెంటు తిరిగివచ్చినవెంటనే వాషింగ్టన్ వర్గములవారు ఊహించుచున్నారు.

ఈపారి దండయాత్ర తప్పదు

'జర్మను యుద్ధయంత్రము త్వరలో శిథిలమగునని తటిల్లల్లోలము జర్మనీలో కలిగినట్లు కనబడదు. జర్మనీలో ఆంతరికలక్షణములు పెచ్చుపెరుగునని మనం ఆశించుచున్నాము. కాని యిది కేవలము ఊహాగానములు కావచ్చును. తమదేశమును శత్రువు లాక్రమించుట యిష్టములేకపోవటచే, తమ సరిహద్దులకు భయమేర్పడినప్పుడే యుద్ధమును ఆపివేయుట జర్మనుల ప్రకృతియై యున్నది. గత యుద్ధములో మనము జర్మనీలోనికి ప్రవేశింపక పూర్వమే వారు యుద్ధమును విరమించుకొనిరి. కాని ఈమాటు జర్మనీపై దండయాత్ర తప్పదు.' అని పత్రికా ప్రతినిధులతో రూజువెల్టుగారు చెప్పిరి.

పసిఫిక్ యుద్ధ వ్యవహారముల పరిసమాప్తి విషయమై చర్చించుటకు మరియొక చర్చిల్-రూజువెల్టు సమావేశము జరుగునని యూహింపబడెను. ఈ సమావేశములో పెసిఫిక్ యుద్ధము ప్రాముఖ్యము వహించును. పెసిఫిక్ యుద్ధ పరిస్థితులను స్వయముగా తెలిసికొనుటకే ప్రెసిడెంటు రూజువెల్టు ఈ పర్యటనము గావించి యుండెను.

బొంబాయి ప్రయాణం మానుకొన్నారు

సేవాగ్రామ్, ఆగస్టు 17 : జిన్నాగారు జ్వరంతో సందుకొన్నారనీ, అందువల్ల తమ ఉభయుల సమావేశము వాయిదా వేయవలసి వచ్చిందనీ జిన్నాగారి యింటి నుంచి ట్రంకు టెలిఫోనువార్త అందగానే గాంధీమహాత్ముడు ఇదివరలో అనుకొన్నట్లు రేపు చేయదలచిన బొంబాయి ప్రయాణం మానకోవడానికి నిశ్చయించుకొనిరి

ఈ సమావేశంవాయిదావార్త ఇంకా సేవాగ్రామానికి అందకముందుగానే ఈ రోజు సాయంత్రం రాజగోపాలాచార్యులుగారు బొంబాయికి ప్రయాణమై వెళ్లిరి. ఆగస్టు 15 వ తేదీగల రాజప్రతినిధికి ఉత్తరం నేడుగాంధీజీఅందుకొన్నారు. (2 పేజీలో)

14 వ సైన్యం బర్మాప్రవేశం

జపాన్ భారతదేశదండయాత్ర విఫలమైంది

సింహళం, ఆగస్టు 18 : మణిపూరునుంచి ఆఖరు శత్రువును తాను తరిమివెయ్యడమైందని అ. పై యుద్ధలేఖరి ఆలన్ హంఫ్రీస్ వ్రాస్తున్నాడు. 14 వ సేన నిన్న పొద్దుపోయి బర్మా సరిహద్దువాటి రెండు మైళ్లు లోపలికి పోయింది. మిత్రసేన టిడ్డింగోడు 'పడి శత్రువును తరిమికొడుతోంది. సుస్థిరమవుతున్న శత్రుసైనికులు మాత్రమే మణిపూరులో చిక్కిపోయారు. జపానువారు పదమాత్ర ప్రారంభించి అయిదు నెలలైంది. ఇప్పుడు గొప్ప అపజయానికి పాల్పడితోకమడిచారు.

మిత్రసేనలు తాళ్లవంతెన వేసుకొని చిండ్విన్‌కు ఉపనది అయిన 'యు' నదిని దాటినవి. ఇక్కడికి టామూ పశ్చిమ దిశగా పడమైళ్లేవుంది. టిడ్డిం రస్తా సరిహద్దు ప్రాంతంలోనూ, సిట్టాంగ్ రస్తాపై అంతంత మాత్రంగానూ శత్రువుతో సంఘర్షణ సాగుతోందిగాని మరెక్కడా మిత్రసేనలకు శత్రువు తారసిల్లటంలేదు. సమలా వెల్లువవలె ప్రవహిస్తున్నవి. బాటలూ చిన్న మోటార్లెగా పోవటానికి శక్యంగాకుండా వున్నవి. దినదినమూ మిత్రసేనలు పోవక తప్పటంలేదు. మిత్ర విమానాలు మధ్య బర్మాలో బాంబులు వేస్తున్నవి.

పారిస్‌కు 25 మైళ్లలో మిత్రసేనలు

బార్‌ట్రెస్, ఆర్లియాన్స్ ఆక్రమణ

లండన్, ఆగస్టు 17: మిత్రసేనలు పారిస్ నగరంపైకి కమ్ముకు వస్తున్నవని జర్మనులే ప్రకటిస్తున్నారు. ఫ్రెంచిరాజధానికి దాదాపు 23 మైళ్లదూరంలో ప్రస్తుతంయుద్ధంజరుగుచున్నదని జర్మన్ హైకమాండ్ ప్రకటన తెలియజేస్తున్నది. ఛార్టర్స్, డ్రూ పట్టణాలమధ్య మూడు పాయలగా ఏర్పడి సీన్‌నదిపైకి అదనపు సేనల సహాయంతో మిత్రదళాలు త్రిశూలం మాదిరి విజృంభిస్తున్నవి. పారిస్ నగర సరిహద్దులకు 23 మైళ్లలో వున్న పెయింట్ ఆర్నాల్టు పట్టణంవద్ద, 30 మైళ్లు వైరుతి దిశగావున్న ఎపెర్నాన్ పట్టణం వద్ద పురోగమిస్తున్న మిత్రసేనలలో తమ సేనలు తలపడుతున్నవనికూడా జర్మన్ ప్రకటన తెలుపుతున్నది. ఈ ప్రాంతాలలో భీషణయుద్ధం సాగుతున్నదట. ఉభయపక్షాలు విచ్చలవిడిగా బేధంలేకుండా అదనపు బలాలను ప్రయోగిస్తున్నవి.

మిత్రసేనలు ఈయార్ నదిని డ్రూ పట్టణంవద్ద దాటి విస్తారంగా అదనపు బలాలను తెచ్చినవి. ఎపెర్నాన్ పట్టణం ఛార్టర్స్, రాంబ్యూలెట్, వర్సైల్సల మీదిగా పారిస్‌కుపోయే రహదారిపై వున్నది. ఇది విశాలమైన రహదారి. నాల్గుకార్లు పక్కపక్కగా ఒకేసారి ప్రయాణం చేయవచ్చు. ఈ రహదారి పారిస్ నగరంలో వైరుతిదిశనుంచి ప్రవేశిస్తుంది. డ్రూ, ఛార్టర్స్ పట్టణాలు మిత్రవశమైనవి. ఛార్టర్స్ పట్టణం పారిస్‌కు వైరుతిగా 44 మైళ్ల దూరంలోవున్నది ఆర్లీన్స్ పట్టణంకూడా మిత్రవశమైంది. ఇది పారిస్‌కు దక్షిణంగా

4 వ పేజీ చూడుడు

బియాలిస్టాక్ ప్రాంతంలో సోవియట్ సేనల విజయం

మాస్కో, ఆగస్టు 17 : పోలెండు రాజ్యముఖ్యనగరమైన వార్సా వద్ద రష్యను లాక్షెద్ద తిరుగుడాడిని ప్రచండంగా సాగించడానికి సన్నాహాలు చేస్తున్నారు. వార్సా నగరానికి తూర్పుభాగంలోన, యీశాన్య భాగంలోను జర్మదాడులను రష్యనులు విఫలమొనర్చుచున్నారు. ఆ సో అనే ప్రదేశంవద్ద మాత్రం జర్మనులు తమబలం చాలా దారుణంగా ప్రయోగించి రష్యను శ్రేణిని భేదించుకొని ముందుకు రాగల్గుతున్నారు.

బాల్టికు రాజ్యాలలో సాగుతున్న పోరాటం కూడా తీవ్రంగానే ఉంది. ఎస్తోనియా రాజ్యాలలోన, లట్వియా రాజ్యంలోను జర్మనుసేనలు స్థిరంగా కదలకుండా ఉండాలని ఇదివరలో నిశ్చయించాయి. అందుకోసం అదటికి కొత్తలక్ష్యసాయాలు సమకూర్చినది

కమూరి పానిధికి సి. పి. (మరాఠీ) లో

జర్మనుసేనలను సముద్రం మీదుగా తీసికొని వచ్చారు. కాని, ఆ బాల్టికు రాజ్యాలలోని రష్యను సేనల ఉధృతం నానాటికి హెచ్చుతోంది.

విస్చులా నదిమీద ఉన్న సాండోమీర్జు నగరం వీధులలో పోరాటం జరుగుతోంది. విస్చులానదిని రష్యను సేనలు దాటి ఎడమ ఒడ్డున ఆక్రమించిన తేవులను విస్తరించుకొంటున్నాయి.

పాన్లీకి పడమరగాను, నైరృతిగాను రష్యనుసేనలు జర్మను సేనలను అరికట్టుట మాత్రమేగాక, ఎదురుదాడినికూడా సాగించాయి. ఇక్కడ జరిగిన పోరాటములో జర్మనుసేనలకు చాలా జనవష్టం కలిగింది.

'మా స్వాతంత్ర్యాన్ని మాకివ్వాలి'

లండను, ఆగస్టు 17 : ఫ్రాన్సును నాజీల బంధనంనుండి విముక్తిచేయడానికి మేము ఆర్జునుని అధికారులు భావిస్తున్నారు. అట్టివారి, మమ్ములను మేము పాలించుకోడానికిగాను, మాకు మా స్వాతంత్ర్యాన్ని ఇప్పుడే ఇచ్చివేయాలి" అని ఫ్రాన్సు దండయాత్రలో పాల్గొనాని శత్రుటార్పెడో ప్రమాదంనుండి రక్షింపబడినారు. త్వరలో భారతదేశానికి వెళి జపాను యుద్ధంలో పాల్గొనాలని వీరందరూ కుతూహల పడుచున్నారని ఈ విలేఖరి తెల్పుచున్నారు.

భారత నావికుడు ఆ మెరికను విలేఖలో చెప్పాడు ఈ నావికుడు కల్కత్తానివాసి. ఇతనితోపాటు మరొకరు భారత నావికులుకూడా శత్రుటార్పెడో ప్రమాదంనుండి రక్షింపబడినారు. త్వరలో భారతదేశానికి వెళి జపాను యుద్ధంలో పాల్గొనాలని వీరందరూ కుతూహల పడుచున్నారని ఈ విలేఖరి తెల్పుచున్నారు.

కావలెను

డిస్ట్రిక్టుబోర్డు ఇంజనీరింగు ఆఫీసు, కడప.

ఈ బోర్డుక్రింద, ఓవర్ సీర్లుగాను, డ్రాఫ్ట్సుమన్ గాను పనిచేయుటకు అప్పర్ సబార్డినేట్ అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతము నెలకు రు 70/- లున్ను హెచ్చుధరల అలవెన్సు రు 18/- లున్ను యివ్వబడును.

(సం.) పి. రాఘవరెడ్డి,
ప్రెసిడెంటు, డిస్ట్రిక్టుబోర్డు, కడప.

ప్రకటన

ఇటీవలివరకు మారిస్ జెంకిటివుగా మా చే నియమింపబడిన పి.ఎస్. కృష్ణస్వామి గారు యిప్పటినుండి మా వద్ద వుద్యోగంలో లేరు. కాబట్టి మా తరపున అతనుచేయు లావాదేవీలకు మేము ఎంతమాత్రము బాధ్యులము కాము. వాటిని మేము అంగీకరించము.

అడిసన్ & కంపెనీ, లిమిటెడ్.,
మద్రాసు.

పామిడి పంచాయితీ బోర్డు

ఇందువల్ల యావన్మందికి తెలియ చేయడమేమనగా, 5వ వార్డులో, డోరు నెం 568 గల, యీ పంచాయితీబోర్డుకు చెందిన మిద్దెను 31-8-44 తేది గురువారము మధ్యాహ్నము 3 గంటలకు, సదరు యింటి వద్దనే (పాతఆఫీసువద్దనే) పంచాయితీబోర్డు ప్రెసిడెంటుగారివల్ల గాని, వారిచే నియమింపబడిన యే యితర అధికారివల్లగాని, బహిరంగముగా యాలం వేయబడును. యాలంపరతులు తెలిసికొనగోరువారు ఆఫీసులో తెలిసికొనవచ్చును.

పామిడి 13-8-44 — టి. నారాయణరెడ్డి, ప్రెసిడెంటు, పంచాయితీబోర్డు.

కవులు వేలంనోటీసు

తూ॥ గో॥ జిల్లా కోర్టు, రాజమండ్రి.
O. S. 36 of 35.

రామచంద్రపురం తాలూకా బిక్కవోలు సబురిజిష్ట్రీ పందలపాక గ్రామంలో వున్న శ్రీరంధి అప్పలస్వామి, సూర్యనారాయణమూర్తి వగైరాలతాలూకు "శ్రీ సత్యనారాయణ రైసుమిల్లు", సదరు పై నెంబరులో అప్పాయింటుకొబడిన రిసీవరుగారి వల్ల గి 27-8-1944 తేదీ ఆదివారం మధ్యాహ్నం గం 2-30 లకు రెండు పంపత్సరములు అద్దెకు యిచ్చుటకు బహిరంగముగా పందలపాక గ్రామంలో మిల్లువద్ద వేలము వేయబడును. ఆభరుపాటుదారు, పాట ముగిసిన వెంటనే రిసీవరుగారికి డెయ్యిరూపాయిలు స్థిరంచవలెను. మిగిలిన మరతులు రాజమండ్రి, ఇన్నీసుపేటలో రిసీవరుగారి ఆఫీసు వద్ద తెలుసుకొనవచ్చును.

ఇంజనువైనర: అలెగ్జాండర్ పాంక్సు, 18 హార్సుపవర్ స్టీమ్‌యింజను, బాయిలర్ మార్షల్ సన్సు, లంకైషైరు

M. 954.

వేలమూరి నరసింహేశ్వర శర్మ,
అడ్వొకేటు (రిసీవరు),
రాజమండ్రి, 16-8-44.

మద్రాసు స్మాల్ కాజ్ కోర్టు
యెదెక్టు పిటీషన్ నెం. 235 ఆఫ్ 1944
వాది:—కోల అమ్మనిఅమ్మాల్.
ప్రతివాది: — మహాదేవి అమ్మాల్.
మహాదేవిఅమ్మాల్‌కు, దంకపొడగ్రామం, బుడపోస్టు గంజాంజిల్లా.

మదరాసు, జి. టి. జనరల్ ముత్తయ్యమొదలిపిళ్ళ 1/20 నెంబరు ఆవరణనుండి నిన్ను పంపివేయుటకు వాదిచే దాఖలుచేయబడిన పైటిటీషను 2వ జడ్జిగారి యెదుట విచారణకై ది 29-8-1944 పగలు 11 గంటలకు వాయిదా వేయబడినది.

ఆర్. తిరుమలై తాతాచారియర్,
వాది తరపు అడ్వొకేటు.

నమ్మకమైన, గుణవంతములైన, సమస్త ఆయుర్వేద ఔషధములు దొరకు స్థలము:
శ్రీ కృష్ణ ఆయుర్వేద ఫార్మసీ,
హెడ్డాఫీసు: ఏలూరు.
కేటలాగు, సలహా ఉచితము.

వైశూచికమాత్ర
క్షీణించిన పీర్యశక్తిని పెంపొందించును. సరములకు పటుత్వమును కండపుష్టి నిచ్చును.
మెదడుపని చేయువారికి ఆత్మమిత్రము.
మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్సు
ఇం బ్రాడ్వే, మదరాసు

గంటల పంచాంగం

తారణ సం॥ భాద్రపద శు॥ ప్రథమ
1944 సం॥ ఆగస్టు 19 శనివారం
శు॥ ప్ర రా 2-45 మఘ రా 11-4 వర్జ్యం ప 9-55 మొ 11-40.
శు॥ ద్వితీయ ఆగస్టు 20 ఆదివారం
ఆ॥ ద్వి తె 4.44 పుబ్బ రా 1-37 వర్జ్యం ఉ 7-55 మొ 9-41 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ భాద్రపద శు॥ ప్రథమ శనివారము

ఒకే దోరణి

ఎల్లుండి, గాంధి—జిన్నా సంప్రదింపులు జరుగ నున్న వనగా, ప్రతిష్టంభన నివారణార్థము గాంధిజీ న్యూసు క్రానికల్ విలేఖరి గిల్డుగారికి తెలియజేసినసూచనల విషయమై, రాజప్రతినిధికి ఆయనకు జరిగిన ఉత్తరప్రత్యుత్తరములను ప్రభుత్వమువారు ప్రచురించుట చమత్కార చర్యగా కనుపడక మానదు. ఇంతలో శ్రీ జిన్నాగారికి ఆకస్మికముగ జ్వరము తగులుట మూలమున, గాంధి—జిన్నా సమావేశము వాయిదా పడినది.

గాంధిజీ 27-వ జూలైనాడు రాజప్రతినిధికి వ్రాసిన లేఖకు రాజప్రతినిధి వ్రాసిన ప్రత్యుత్తర ధోరణిని గమనించిన యెడల, బ్రిటిషు ప్రభుత్వము యుద్ధకాలములో సంపూర్ణబాధ్యతాయుతమైన ప్రభుత్వమే కాక, సాధారణ "సివిలు" ప్రభుత్వాధికారముకూడ భారతీయులవశము చేయుటకు సంసిద్ధముగ లేరనివిస్పష్టమవుచున్నది. తాను గిల్డుగారికి వ్యక్తీకరించిన సూచనలను మాస్టరు ప్రభువు సంగ్రహముగా తెలిపెననియు, "ఉభయుల సంప్రతింపులకు అది ప్రాతిపదికగా ఏర్పడవచ్చునని" యూ, "పరిష్కారమును కాంక్షించే ఎడల ఉత్తరప్రత్యుత్తరములకు బదులు సమరసమైన మిత్ర సంభాషణలు సాగింపవలెను" అనియూ, గాంధిజీ ఎంతో సహృదయమైన ఆతురతతో వ్రాయగా, రాజప్రతినిధి దాని నేమాత్రము హర్షించలేక నిస్సారము, నికృష్టమైనజవాబు వ్రాసెను. సమాధానము కుదిరినా కుదురక పోయినా సంభాషణలు జరిపినంత మాత్రమున వచ్చెడి ప్రమాద మేమియును లేదుకదా? ఒకవేళ సమాధానము కుదురగల దేమో కూడను! ఉత్తర ప్రత్యుత్తరములవల్ల విదితమవని విషయము లనేకము, పరస్పర సమరస సంభాషణలవల్ల విస్పష్టమై, దురభిప్రాయములు తొలగి సమాధానమునకు మార్గ మేర్పడవచ్చును.

ఆగాఖాను భవనములో బందీకృతుడుగా వున్నప్పుడు అడిగిన మాట అటుంచి, విడుదలైన తరువాత సంభాషణకు అవకాశమివ్వవలెనని గాంధిజీ కోరుతూ వచ్చెను. అయినప్పటికీ కూడ రాజప్రతినిధి దానికి విముఖత్వము చూపుట విచిత్రము, విపాదము అని చెప్పవలసి యున్నది. ఇదివెనుక వెల్లింగ్డను ప్రభువు గాంధిజీ ఎడచూపిన తిరస్కారభావమును స్ఫురణకు తెచ్చుచున్నది. దీనివల్ల దేశమున గాంధిజీకి గల ఉత్కృష్ట స్థానమునకు ఆవంతకూడ భంగము కలుగజాలదు. బహుశః గాంధిజీకి, వ్యక్తిసంభాషణలకు అవకాశమిచ్చిన తమ ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగము కలుగునని రాజప్రతినిధి ఊహించెనేమో తెలియదు. ఈ విధమైన ప్రతిష్ఠకు లోనయ్యే ఇదివరలోన రాజప్రతినిధులు, గాంధిజీ శక్తిని తృణీకరించి, భారత సమస్యను పరిష్కరింపలేక, జాతీయవాంఛను ఇనుమడింపజేసి వెడలిపోయిరి. ఈ కానువాయి వేవెలు ప్రభువునకు కూడ తప్పనట్లు లేదు.

గాంధిజీని సంభాషణలకు, సమరసభావముతో రాజప్రతినిధి ఆహ్వానింపక పోవుటయే గాక, "1942 లో మౌలానా అబుల్ కలామ్ అజద్ గావించిన ప్రతిపాదనలకు, మీరు ఇపుడు గావించిన ప్రతిపాదనలకు చాలా సామ్యమున్నది. అపుడు బ్రిటిషు ప్రభుత్వము ఎందుకు నిరాకరించవలసి వచ్చినదో ఇపుడు అదే కారణాలవల్ల నిరాకరించవలసివస్తున్నది" అని ఆయన (గాంధిజీ) చేసిన క్రొత్త సూచనలను త్రోసివేసెను. అలా త్రోసివేయుచో, భారత స్వాతంత్ర్య లబ్ధికి ఆయన ఏకరువుపెట్టిన షరతులు న్యాయా, న్యాయములేవిధముగా నున్నప్పటికీ, ఆయన ప్రదర్శించిన, నిష్కాపట్యమునకు నిష్కర్షకు అభినందించవలసియున్నది. యుద్ధము ముగిసి, కొత్త రాజ్యాంగము ఏర్పడి, అమలులోనికి వచ్చేవరకు, బ్రిటిషుప్రభుత్వము, రాజప్రతినిధి సమస్త విషయములపైన అధికారము కలిగియుండవలెననటమే గాక, ప్రస్తుతము కేంద్రమున ఏర్పడే ప్రభుత్వము, ఇపుడున్న రాజ్యాంగ చట్ట పరిమితిలోనే పనిచేయవలెననుచున్నారు. ఈ పద్ధతులమీద నిర్మాణమైన తాత్కాలిక ప్రభుత్వము కూడ జయప్రదముగా నడువవలెనన్న, అన్ని సంఘములమధ్య నూతన రాజ్యాంగ నిర్మాణ విధానముపై ఏకీభావము కుదురవలెను, అని సూచించిరి. తమ వైఖరిని ఇంత విస్పష్టముగా వర్ణించినపుడు ఇంకను ఉపసంహరింపబడని క్రిప్సు సూచనలు అనిర్వచనీయమైన భవిష్యత్తును గురించి ఏమి హామీనము చేయుచున్నప్పటికీ ప్రస్తుతము మాత్రము ఇపుడున్న రాజప్రతినిధి కౌన్సిలునకే పెద్ద పేరుపెట్టి సాగించదలచిరను విమర్శలకు వాటి నిర్మాతలుగాని, అభిమానులుగాని ఆగ్రహపరవశులు ఎందుకు కావలిసియున్నదో సామాన్యులు ఊహింపజాలరు. ప్రస్తుత శాసనసభలో నున్న వివిధ ప్రజాపక్షములకు చెందినవారు, రాజప్రతినిధి కార్యవర్గములో ఉండి శాసనసభలో ఉన్న ఆ పక్ష ప్రతినిధులకు బాధ్యులుగా లేనపుడు, దాని వల్ల ప్రయోజన మేమున్నది? అందువల్లనే గాంధికి శాసనసభకు బాధ్యమైన కేంద్రప్రభుత్వ ముండవలెనని కోరినది. సివిలు, మిలిటరీ, కార్యక్రమమునకు సంఘర్షణ రాకుండుటకుగాను, సైనిక విధానము యథావిధిగానే సాగేటట్లున్నూ సూచించెను. భారత ప్రభుత్వమునకు, జాతీయమైన వ్యక్తిత్వము, బాధ్యత ఏర్పడవలెననే ఆయన సూచనల తాత్పర్యము. ఇది బ్రిటిషు ప్రభుత్వమునకు గిట్టదు కాబట్టి అల్పసంఖ్యాకుల సమస్యను గాని లేక, మరొకటి గాని ఆ కోరిక తృణీకరణకు కారణముగా చెప్పుట పరిపాటి అయినది. ఇపుడు రాజప్రతినిధి పరిపాలనా విధానము విషయము నతమవైఖరిని స్పష్టీకరించుచూ చేసిన ప్రకటన, కొద్దిరోజులలో జరుగబోవు గాంధీ—జిన్నా సంప్రతింపుల మీదను, మరితరపక్ష వైఖరుల మీదను ఏ విధమైన ప్రభావముండునో చెప్పనవసరము లేదు. భారత సమస్యా పరిష్కారమునకు ఏకీభావము కావలెననే ముక్త కంఠముతో బ్రిటిషువారు ప్రకటించుచున్నారో, ఆ ఏకీభావము భారతసంఘముల మధ్య ఏర్పడుటకు బ్రిటిషు వైఖరి ప్రతిబంధకముగా నున్నదని రాజప్రతినిధి గాంధిజీకి వ్రాసిన దానివల్ల ధ్రువపడుతున్నది.

గాంధీజీ ప్రయత్నం ఫలిస్తే—

"రాజకీయ ప్రతిష్టంభన పోతుంది" — లండన్ టైమ్స్

లండన్, ఆగస్టు 17: ఇటీవల వైస్రాయికి గాంధీకి జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను బట్టి చూస్తే రాజకీయప్రతిష్టంభనను తొలగించడానికి గాంధీజీ చేస్తున్న కృషి ఏమీ లేనట్లు బోధపడుతున్నదని లండనుటైమ్సు వ్యాఖ్యానంచేస్తూ యిలా వ్రాసింది.

జూలై 27 తే గాంధిజీ వ్రాసిన ఉత్తరంలోని విషయాలు చదివి చూస్తే తన కాంగ్రెసు పార్టీ తరపున మాత్రమే గాంధీజీ బేరమాడుచున్నట్లుగా ఉంది. గాంధీజీ ఏదికోరినా కాంగ్రెసు పార్టీ లాభం ఆలోచించి కోరుతున్నాడు. కాని దేశంలో ఇతర అల్పసంఖ్యాక పక్షములుకూడా ఉన్నాయి. భారతజాతి అంటే కాంగ్రెసు పార్టీ ఒక్కటేకాదు. జిన్నాతో సమాధాన ప్రయత్నాలు చేస్తున్నసమయంలో నే వైస్రాయితో గాంధీజీ బేరమాడుతున్నాడు కనుక జిన్నాతో సమాధాన మేర్పడిన పిమ్మట, వైస్రాయికి గాంధీజీ సూచించిన మరతు పద్ధతులు చాలావరకు మార్పు చెందవచ్చు. జిన్నాతో గాంధీజీ సమాధానపడిన తర్వాత జెయిలులో నున్న కాంగ్రెసు వర్కింగు కమిటీతోను గాంధీజీతోను వైస్రాయి వ్యవహార పరిష్కారం చేసికోవలసి యుంటుంది గాంధీజీకి వైస్రాయియిచ్చిన జవాబుసహ్యంగాఉంది.

గాంధీజీ ఉదారభావం చూపించి జిన్నాతోను సంస్థానాధిపతులతోను సమాధానానికివస్తే చాలా ఘనకార్యమును సాధించినవాడవుతాడు. బ్రిటిషువారు కూడా తమ సద్భావము చూపిస్తారు. రాజకీయ ప్రతిష్టంభనం అంతరించేకాలం సమీపిస్తుంది.

ప్రతిష్టంభన నివారణకు బ్రిటిషువారే ముందుపడవలెను

'స్పెక్టేటరు'లో ఒకవిలేఖరిసూచన

లండను, ఆగస్టు 17: భారత ప్రతిష్టంభనను పరిష్కరింపగలిగే పూనిక భారతదేశంనుంచి వచ్చే సూచనలులేవు కాబట్టి ఈ ప్రతిష్టంభనను అంత మొందించడానికి బ్రిటిషువారే ముందుపడి పూనకోవలెనని ఈ వారపు "స్పెక్టేటరు" పత్రికలో ఒక విలేఖరి మారుపేరుతో ప్రకటించారు. ఇటీవలనే ఇండియానుంచి తిరిగివచ్చిన ఈ విలేఖరి ఆ ప్రకటనలో ఇంకా ఇలా తెలియజేస్తున్నాడు. "భారత రాజకీయాలను తిగి ఒక రీతి నీతి గలదశకు తెచ్చుటకై మనవిచేకొన్నీ, విజ్ఞానాన్నీ ఉపయోగించుట మనవిధియైయున్నది. మళ్లీ మళ్లీ పట్టి స్వాతంత్ర్య ప్రధానప్రకటనలు పునశ్చరణ చేయడంవల్లను, విభేదాలు లేకుండా అందరూ కలసికట్టుగా కూడుకొని నూతన రాజ్యాంగ విధానాన్ని నిర్మించుకొమ్మని ఊరికే భారతీయ ప్రజలను కోరడం వల్లనూ మన మీ కార్యంలో నెగ్గలేము. మనమే వారినందరినీ ఒకటిగా కూడగట్టుకొని వచ్చునట్లుచేయవలెను. యుద్ధం ముగిసిన వెంటనే రాజ్యాంగవిధాన నిర్మాణం చేయగల ఒక సంఘాన్ని ఏర్పాటుచేయుటకు క్రిప్సుప్రణాళికలో ఒక సూచన చేయబడియుండెను. ఈ సూత్రాలమీద ఒక సర్వప్రాతినిధ్య సమావేశాన్ని వెంటనే కూడగొడ్తామనీ, దాని పని నిరాఘాటుగా సన్యంగా జరిగిపోవుటకు తమ అధికార ప్రకారం ఎన్నెన్ని సౌకర్యాలు ఇవ్వడానికి వీలున్నదో అన్ని సౌకర్యాలూ తప్పక కలుగజేస్తామనీ ప్రభుత్వంవారు ఒక ప్రకటనచేయడం కంటె భారతీయులలో వెనుకటి సామరస్యాన్నీ, వెనుకటి సౌహార్దాన్నీ పునస్థాపితం చేయగల మార్గం వేరే లేదు. ఈ సంఘం ఎన్నిరోజులలో తనపని ముగించవలసి వుంటుందో అందుకు ఒక కాలావధినికూడా ఏర్పరచవలెనని నేను సూచిస్తున్నాను."

గాంధీ—జిన్నా సంప్రతింపుల మీదను, మరితరపక్ష వైఖరుల మీదను ఏ విధమైన ప్రభావముండునో చెప్పనవసరము లేదు. భారత సమస్యా పరిష్కారమునకు ఏకీభావము కావలెనని ముక్త కంఠముతో బ్రిటిషువారు ప్రకటించుచున్నారో, ఆ ఏకీభావము భారతసంఘముల మధ్య ఏర్పడుటకు బ్రిటిషు వైఖరి ప్రతిబంధకముగా నున్నదని రాజప్రతినిధి గాంధిజీకి వ్రాసిన దానివల్ల ధ్రువపడుతున్నది.

ద. ఫ్రాన్సులో పురోగమనం

టులాన్‌కు 4 మైళ్లలో అమెరికన్ సేన

జర్మన్‌లు ఇంకా ప్రతిఘటన ప్రారంభింపలేదు

లండను, ఆగస్టు 17: మిత్రసేనలుకేన్స్ పట్టణంలో స్థిరమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నవని జర్మను వార్తాసంస్థ ప్రకటన తెలియజేస్తున్నది.

టులాన్ పట్టణానికి ఉభయ పార్శ్వాల నా మిత్రసేనలు దిగడానికి కొత్త ప్రయత్నాలు జరిగినవని జర్మను రేడియో ప్రకటిస్తున్నది

టులాన్‌కు నాల్గుమైళ్ల దూరంలో వున్న ప్రమోంటర్ పట్టణాన్ని మిత్రసేనలు పట్టుకొన్నవని ఆల్జీర్స్ రేడియో ప్రకటన.

ఫ్రాన్సు దక్షిణకోస్తాలో దిగిన అమెరికన్, ఫ్రెంచిసేనలు లోతోపలికి శీఘ్రగతిని చొచ్చుకు పోతున్నవని కూడా ఆల్జీర్స్ రేడియో ప్రకటిస్తున్నది. ఈ ప్రకటనలోవున్న ఇతర విశేషాలు ఇవి. "అనేక పట్టణాలు, గ్రామాలు మిత్రవశమవుతున్నవి. సముద్రతీరంలో వివిధ ప్రాంతాలలో దిగిన మిత్రసైనికులు ఏకమైనారు. అంటే యుద్ధరంగం 50 మైళ్ల వెడల్పున ఒక వరసగా ఏర్పడిందన్నమాట. ఇప్పటివరకు బీచ్‌హెడ్ ప్రాంతి విస్తీర్ణం 500 చదరపుమైళ్లు వుంటుంది. కాన్‌ట్రోపెజ్, శాన్‌మాక్సిమిన్, సెయింట్ రఫేల్, ఫ్రెజస్, లీలవాండో, లీమై, లీలక్, లార్క్, కొల్లాబ్రీర్స్ అనే పట్టణాలు మిత్రవశమైనవి. శత్రుశ్రేణులు వెనుకభాగంలో విమానాలద్వారా, పారషూట్లద్వారా దిగిన మిత్రసేనలు కోస్తాలోదిగిన మిత్రసేనలు కలుసుకున్నవి. సైనిక స్థానాలు ఇప్పటికీ స్వల్పంగానే వుంటున్నవి."

దక్షిణ ఫ్రెంచికోస్తాపై దిగడంలో మూడు ప్రసిద్ధ అమెరికన్ దళాలు దారితీసినవని మేజర్ జనరల్ అలెగ్జాండర్ పాచ్ తెలుపుతున్నాడు.

20 మైళ్ల పురోగమనం

ఇండియా అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి అబ్దుల్ ఖ్వారిషీ ఇలా వ్రాస్తున్నాడు: జనరల్ అలెగ్జాండర్ పాచ్ అధ్యక్షత క్రింద పోరాడుతున్న అమెరికన్ సప్తమ సైన్యం 20 మైళ్లు లోపలికి చొచ్చుకొని పోగలిగింది. టులాన్, కేన్స్ పట్టణాలకు ఇప్పుడు ప్రమాదం వాటిల్లుతున్నది. యిరువైపులా ఉత్తమరేవుస్థానాలు. లీలన్ ద్వారా పోయే టులాన్—శాన్‌రఫేల్ రహదారి చాలావరకు శత్రునిశ్శేషం చేయబడింది. తాటితోపులకు ప్రఖ్యాతి చెందిన హైయెర్స్‌వద్ద యుద్ధం సాగుతున్నది. సప్తమ సైన్యం కేన్స్‌దిశగా పురోగమిస్తున్నది దక్షిణ ఫ్రెంచి యుద్ధగమనాన్ని బ్రహ్మాండమైన అడుక్కత్తెర వ్యూహంగా మార్చడానికి మిత్రటాంకుదళాలు, టాంకు విధ్వంసక ఆయుధాలు యత్నిస్తున్నవి.

రివీరాప్రాంతంలో మిత్రసేనలు దిగిన 48 గంటలలోనే అమోఘ విజయాలు చేకూరినవని క్వెరిషీ వ్రాస్తున్నాడు. సగటున 11 మైళ్లివరకు మిత్రసేనలు కోస్తాలోకి చొచ్చుకుపోయినవట.

శత్రు ప్రతిఘటన

దక్షిణఫ్రాన్సులో మిత్రసేనలకు నష్టాలు స్వల్పమేననీ, శత్రువుకు విశేషనష్టాలు సంభవిస్తున్నవనీ, శత్రు ప్రతిఘటన మొదట అనుకున్నంత శ్వల్పంగా లేదనీ రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు.

బీచ్ హెడ్ ప్రాంతాలలో ఒకచోట మిత్రసేనలు టాంకులకుసైతం దొరికినవని జర్మన్ రేడియో ప్రకటిస్తున్నది.

దక్షిణఫ్రెంచికోస్తాపై మిత్రసేనలు ఇప్పటికీ నిరంతరాయంగా దిగుతునేవున్నవని మెడిటరేనియన్ రంగ మిత్రకార్యాలయం ప్రకటిస్తున్నది.

బీచ్‌ప్రాంతాలు క్రమేపీ విస్తరింపబడుతున్నవని మెయిల్లాండ్ కార్యాలయ ప్రకటన. ఈయుద్ధరంగంలో జర్మన్ విమానంచలనం కనపించడంలేదు. తీవ్రమైన శత్రుసైనిక ప్రతిఘటనకూడా లేదు

ప్రధాని చర్చిల్

8వేలా బీచ్‌హెడ్స్‌లో ఒకచోట దిగి యుద్ధరంగాన్ని స్వయంగా పరిశీలించాలని ప్రధాని చర్చిల్ కుతూహలపడ్డాడు. కాని, ప్రస్తుత పరిస్థితిలో ఆయనను సముద్రతీరంవైపుకి పోనివ్వడం మంచిపనికాదని భావించబడింది.

లానపోలీ, డ్రాగ్వినాన్ జెస్సీలీక్, క్యూర్స్ అనే పట్టణాలు కూడా మిత్రవశమైనవి. డ్రాగ్వినా స్ట్రీజస్‌కు 16 మైళ్ళ దూరంలో వున్నది లానెపోలీ కేన్స్ విమానాశ్రయంవద్ద వున్నది. క్యూర్స్ టులాన్‌కు ఈశాన్యంగా పదిన్నర మైళ్లలో వున్నది

రెండు జర్మన్ దళాలు మిత్రసేనలను ప్రతిఘటిస్తున్నట్లు కనిపిస్తున్నవి. రవ్యులు, చెక్కులు, పోలిష్‌వారు ఈ సైన్యాలలో వున్నారు.

అఖిలరాజ్యసమితి రష్యాకు గిట్టదు

పెద్దరాజ్యాల ఆధిపత్యమే ఉండాలి

లండను, ఆగస్టు 17: యుద్ధానంతర ప్రపంచశాంతి భద్రతలకు ఏవిధమైన అంతర్జాతీయ కట్టుదిట్టములను చేయవలెననే విషయమై వచ్చేవారంలో డంబార్టనవద్ద చర్చలు జరుగనున్నవి కాని, ఆ విషయంలో రష్యాయొక్క వైఖరి చాలా విపరీతంగా ఆశాభంగకరంగా ప్రకటింపబడినదని అమెరికాలోని వాషింగటను నగరంనుంచి వార్తలువచ్చాయి.

అమెరికా విదేశాంగ కార్యదర్శియైన కార్డెలు హుల్లుగారు అంతర్జాతీయ వివాదములను పరిష్కరించుటకు అఖిల ప్రపంచ రాజ్యసమితి నొకదానిని ఏర్పాటు చేయడం మంచిదన్నారు. అంతర్జాతీయ సమితియొక్క ఉత్తరవులను అమలు జరుపుటకు అంతర్జాతీయసైన్య నివహం కూడా కొంత ఉండవలెనన్నారు. కాని, రష్యా ప్రభుత్వం యిటువంటి అఖిలరాజ్య సమితిని ఏర్పాటు చేయుటకు ఒప్పుకొనడంలేదు. అంతర్జాతీయ సైన్య నివహం ఏర్పాటు చేయవలెనే పద్ధతిని కూడా రష్యా ఆమోదించడంలేదు. 4 పెద్ద మిత్రరాజ్యాలమాత్రమే ఒక ధర్మపీఠంగా ఏర్పడి అంతర్జాతీయ వివాదములను పరిష్కరించవలెనని రష్యా తన సంకల్పంగా వెల్లడించింది. (అమెరికా, ఇంగ్లాండు, రష్యా, చైనా) అనే నాలుగు పెద్దగా జ్యాలే ప్రపంచానికి న్యాయ నిర్ణయ పీఠంగా ఏర్పడి వ్యవహరించవలెనట. ప్రపంచంలోని ఒక్కొక్క ప్రాంతంలో పై చెప్పిన మిత్రరాజ్యాలలో ఒక్కొక్క మిత్రరాజ్యం ఆధిపత్యంవహించి దురాక్రమణలు జరుగకుండాచేసి ప్రపంచ శాంతిని కాపాడాలి.

సభలూ, వూరేగింపులపై నిషేధం

1 వ తేదీ తరువాయి

బొంబాయి పోలీసు ఉత్తర్వులు

బొంబాయి, ఆగస్టు 17: ఒక ప్రభుత్వ ప్రకటన ఇట్లని తెలియజేస్తున్నది: "గాంధీ—జిన్నా సమావేశం ఎన్నిరోజులు జరుగుతుందో అన్నిరోజులూ బొంబాయి నగరంలో ఏలాటి బహిరంగ సభలుగాని, ఊరేగింపులుగాని జరుపరాదు అని పోలీసు అధికారులు నిషేధాజ్ఞ చేసియున్న సంగతి ప్రజలకు ఇందుమూలముగా జ్ఞప్తికి తెస్తున్నాము. అటువంటివి జరుపదలచుకొన్నవారు ముందుగా పోలీసు కమీషనరు అనుమతిపొందవలసివుంటుంది. మరిన్నీ, ఈ సమావేశం జరిగే నాలుగు రోజులూ 'మలబారు కొండ'పైన ఏలాటి సంపుగాని కూడడానికి వీలులేదు ఆ నాలుగురోజులూ ఆ ప్రాంతంలో నివసించేవారికి తప్ప మిగతాజనానికి ఆ రహదారిని బందుచేసి వేస్తారు."

గాంధి రాజాజీలతో బ్రిజ్‌లాల్ జహీర్ చర్చలు

వర్ధా, ఆగస్టు 17: జిన్నాతో చర్చకై ఇదమిత్థమని ఆంశములను ముందుగానే గాంధిజీ నిర్ణయించుకున్నారనీ, అట్లయితే సర్వప్రదింపులు భగ్నం కావచ్చుననీ వెల్వడిన వదంతులు కేవలం నిరాధారములని, విచారించగా తెలియవచ్చింది.

పంజాబ్ హిందూమండలి కార్యదర్శి లాల్ బ్రిజ్‌లాల్ గాంధీజీ, రాజాజీలతో సంభాషించాడు. కమ్యూనిస్టుపార్టీ పంపిన పజ్జాన్ జహీరుతో గాంధిజీ చేదు చాలసేపు చర్చించారు. సాంఘిక సమస్యా పరిష్కారమార్గం అనే ఒక కరపత్రాన్ని జహీర్ గాంధీజీకి అందజేశాడు.

మియ్యాల సంగతేమిటి?

జిన్నా కొక ప్రశ్న

లహ్నో, ఆగస్టు 17: పాకిస్తాన్‌లో మియ్యాల స్థానాన్ని తెలియజేయ వలసిందని మియ్యా సంస్థ నాయకుడు ఆలీజహీర్ గారు జిన్నాగారికి వ్రాశారు చర్చకు రమ్మని కబురువస్తే, వెళ్లి జిన్నాను కలుసుకవస్తారు.

ఖాన్సార్ హాడాపిడి

బొంబాయి, ఆగస్టు 17: గాంధి—జిన్నా సంప్రదింపుల సమయంలో ఖాన్సాన్ నాయకుల సమావేశం ఒకటి బొంబాయిలో జరిగేటందుకై ప్రయత్నాలు జరుగుతున్నవి.

బొంబాయి శాసనసభ్యుల సభ

బొంబాయి, ఆగస్టు 17: బి. జి. ఖేర్ అధ్యక్షతను ఆగస్టు 19 వ తేదిన బొంబాయి (కాంగ్రెసు) శాసనసభ్యుల సమావేశం జరుగుతుంది. 80 మంది లో 50 మంది హాజరవుతారని అనుకుంటున్నారు. అప్రె.

"నేను ఆంధ్రరాష్ట్ర స్థాపనకు ప్రతికూలుడను కాను"

రామనాథనుగారి అల్పసంఖ్యావర్గ హక్కుల ప్రచారము

మదరాసు, ఆగస్టు 18: "నా సహోద్యోగులు కొందరు నేను ఆంధ్రరాష్ట్రానికి ప్రతికూలుడనని రి. నేనెన్నడు ప్రతికూలుగా లేను. కాంగ్రెసు అధికారమునందున్నపుడు రాష్ట్రం యిచ్చియే యుందును. కాని బ్రిటిషు అధికారులు యివ్వనివ్వలేదు." అని మాజీమంత్రి ఎస్. రామనాథనుగారు నిన్న సాయంకాలం గిండీ ఇంజనీరింగు కాలేజి విద్యార్థి సంఘమునందు రాజకీయ పరిస్థితులనుగురించి ఉపన్యసిస్తు చెప్పిరి. "ప్రదేశస్థానవాంఛకు ఆంధ్రరాష్ట్రపు కోర్కెకు కారణాలు వేరుగా నుండవచ్చు. భావిరాజ్యాంగ నిర్మాణానికి ప్లానులు తయారుచేస్తున్న యీ సమయమునందే యీ కోర్కెలన్నింటియొక్క అవసరములను గుర్తించి తగు ఏర్పాటులు చేయాలి. తమిళదేశంలో ప్రబలిన బ్రాహ్మణ్యాబ్రాహ్మణ వైరుధ్యమే తెలుగుదేశంలో ప్రత్యేక రాష్ట్రందోళనకు కారణం. తెలుగుజిల్లాలలో బహుళ సంఖ్యాకులను రయితులు బ్రాహ్మణేతరులు. వారికి నీరివ్వకలసిన పి. డబ్ల్యు. డి. ఉద్యోగులు సర్వసాధారణంగా అరవదేశపు బ్రాహ్మలయియుండిరి అందుచే వారికి వీరికి సర్వదా తగవులు వస్తూవుంటే, ఆంధ్ర రయితులకు అరవబ్రాహ్మణఉద్యోగులపై గల ద్వేషం అరవవారందరిమీదకు ప్రాకి, ఆంధ్రులు ప్రత్యేకరాష్ట్రం కోరుటలో ఫలించెను. ఆంధ్ర రాజనీతిజ్ఞులును, జమీందారులు యీయదను గైకొని జస్టిసుపార్టీ నాయకత్వం వహించి అధికారం చేజిక్కించుకొనిరి. దక్షిణాది బ్రాహ్మలు కూడ అసమవిషయం విడచి, తెలుగువారి ప్రత్యేకతవాదము పెద్దదిచేసి చెప్పసాగిరి. తమిళ ఇసై (సంగీతం) ఉద్యమం కూడ అట్లే ప్రారంభమయ్యెను. సంగీతంలో "పండితేజము" సాధారణ తమిళ ప్రజలకు యిష్టంలేక స్వభావములో పామరు పండితులకు కోరుచున్నారు. ఇటువంటి కోర్కెలన్నింటిగూర్చి ఉభయపక్షాలవారు ఒకచోట సమావేశమయి త్వరగా పరిష్కారం చేయుట మంచిది." అని రామనాథనుగారు తెలిపిరి.

రష్యాలో ఇంజనీరింగు పనియందు యువకులు ఎక్కువ శ్రద్ధచూపినయు, ఇండియా అభివృద్ధికి గూడ ఇంజనీరులే ఎక్కువ తోడ్పడాలనియు తెలిపిరి. "పాతకేర్లు గృహపరిశ్రమల యందు కృషి చేశాను. కాని వాటివల్ల దేశానికి యెక్కువ లాభం లేదని తెలిసింది. అవి కొద్దిమందికి మాత్రమే లాభించగలవు. ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండే ఆర్థికాభివృద్ధి కూడ చేకూరగలదు. స్వాతంత్ర్యం బడయుటకు రెండుకావాలి. మనశక్తి అభివృద్ధి చేసుకోవాలి. మన స్వాతంత్ర్యం మనం కాపాడుకోగలమనే నమ్మకం వుండాలి విదేశీయులకు నచ్చజెయాలి. దేశం రక్షించుకొని యుద్ధం కొనసాగించగలమనే ధైర్యం బ్రిటిషువారికి కలుగక పోవుటచేతనే క్రిప్సు సూచనలు విఫలమయినవి. అహింసాసిద్ధాంతంలో మన నాయకులకు గల నమ్మకమే బ్రిటిషువారికి అనుమానం కలిగించింది. గత పాతికేండ్లలో మననాయకు లవలంబించిన యీ అహింసాపద్ధతి, మత సమస్యలందు వారి వైఖరి విఫలమయినవి. కనుక యిపుడయినను వాటిని విడచి, యితరదేశాలవారి పద్ధతు లవలంబిస్తే లా

బైనిన్ అమారా సేవించుటకు ముందు, తరువాత

మీరు అలసినారా? నీరసముగా నున్నారా? నరములు బలహీనతకలదా? ఉత్సాహముడిగినదా? జబ్బు అనంతరము శక్తి, సామర్థ్యములు క్షీణించినవా? అట్లు అయినచో మీకు శక్తి, చేకూరుటకు బైనిన్ అమారా సేవింపుడు. దానికిమించినది లేదు.

తయారుచేయువారు:

ఆలెన్ అండ్ హాన్‌బరీస్ లిమిటెడ్.

(ఇంగ్లండులో ఇన్‌కార్పొరేటు కాబడినది.)

స్లయిన్ బిల్డింగ్స్, కలకత్తా.



నీరసమునకు, బైనిన్ అమారా

శివాజీ

కుట్టుదారము

ఎట్టి కుట్టుపనికైనను మీ కీమారు దారము కావలసినపుడు శివాజీ కుట్టుదారము కొనుడు.

ఇండియాలో తయారుచేయబడినది:

అక్మి త్రెడ్ కంపెనీ లిమిటెడ్,

బ్యాంక్ ఆఫ్ బరోడా బిల్డింగు, అపోలోవీధి, బొంబాయి.

గ్లాక్సో

బిడ్డల ఆహారము

ప్రజలకు

కంట్రోలు ధరలు

1943 డిసెంబరు కంట్రోలు అర్థసత్యము. గ్లాక్సో లేబరేటరీస్ లిమిటెడ్. వారి పైదిగ్గల పాల ఆహారము యొక్క గరిష్ఠమైన చిల్లరధరలు దిగువ లెఖ్ఖలనివి. అవి యిప్పటినుండి అమలులో నుండును.

DRUG PRICE CONTROL INDIA

గరిష్ఠ ధరలు

1 పౌ॥ డబ్బాలు	రు.	2-13-0
2 పౌ॥ ,,	రు.	5-6-0

ఇంతకన్న హెచ్చుగా కొనుగోలుదారులు చెల్లించవద్దు. చిల్లరవర్తకులు అధిక నగదులకిదు. తీసుకొనండి. ఏమైన పిర్యాదులుంటే. న్యూడిల్లీ. ఇండస్ట్రియల్ అండ్ సివిల్‌సప్లయిస్ డిపార్టుమెంటు రెండుబిరదండి.

వర్తకులయొక్కయు ప్రజలయొక్కయు శ్రేయస్సుకొరకు ప్రకటింపబడినది.

గ్లాక్సో లేబరేటరీస్ లిమిటెడ్.

ఇండియాలో ప్రతినిధులు:

హెచ్. జే. ఫోస్టర్ అండ్ కో లిమిటెడ్.

బొంబాయి - కలకత్తా - మద్రాసు - లాహోరు.

డాక్టర్ అండ్ కో., పి. టి. మద్రాసు.

వేరుశనగనూనె & కొబ్బరినూనె

పెద్దపెద్ద మొత్తములలో దిగుమతి చేయుచున్నాము. కాలట్టి వ్యాపారులును, మిల్లుయజమానులును తమ పరగుణములకొలిచేమన్న మంపగోరెదరు.

BRIJLALL & CO.,
161/1, హరిసన్ రోడ్, కలకత్తా.
టెలిఫోన్: బి బి.570 * టెలిగ్రా:"GENIMEX"

జాతకఫలములు

జననతేదీ జననకాల ఘడియలుగాని, ప్రస్తుత యించుమించు వయస్సుతో 2 అరచేతులయొక్క ముద్రలుగాని పంపినచో జాతకునియొక్క ఆయుర్దాయము, కళత్రసుఖము, సంతానము, ఉద్యోగము మొదలగు 25 ఫలములు ప్రాసి రు 2/4/- లు వి.పి.గా పంపబడును. 5 ప్రశ్నలకు (ఒక జాతకమునకు సంబంధించినవి) గాని ఒక సంవత్సర మాన ఫలములకుగాని రు 1/4/- లు అగును. (తాయెత్తులు గూడ యీయబడును.)

ఆకెళ్ల వెంకటశాస్త్రి,

గోపాలపురం & పోస్టు (వయా) తణుకు, (ఎం. ఎస్. ఎం. రైల్వే) తూ॥ గోదావరిజిల్లా.

బహుమానము రు. 1,000.

మెనో లైఫ్ పిల్సు అనేకరోజులుగా నిరిచి పోయిన ఋతుస్రావమును ఒకేదినములో రక్కజేరదును. వెల రూ. 5-8-0 మెన్సో లైఫ్ స్పెషల్ ఋతుస్రావమును వెంటనే చేకూర్చుశక్తిగలది వెల రు. 12-4-0

గ్యారంటీ: సాంద: 2 సం॥ తాత్కాలికమును గర్భనిరోధానికి గొప్ప ఔషధము. వెల రు. 5-4-0. నిరంతర గర్భనిరోధమునకు రు. 10-4. వీటివల్ల గుణములేదని నిరూపించువారికి రూ. 1000 బహుమానము.

KAVIRAJ L. SINGHA, (A.P.M.)
Gawalmandi, LAHORE, 3 (2-91)

స్టిమర్ మార్కు

తేయాకు కాఫీ

రుచియందును వాసనయందును శ్రేష్ఠమయినది.

అన్ని పోట్ల దొరకును.

INDIAN TEA & COFFEE CO.,
52, BUNDER STREET.
MADRAS. G. P. S.

రైతులారా! గ్రత్త పోరడ!!
తవరు బంగారు-బాపలసినప్పుడు పొద్దుచేయకోకండ్రు.

ఉంగరములు

ఇవి బంగారు గిల్టుచేసిన నవరాళ్ళు. లోపల లోహపు కడ్డీమీద బంగారు లేక రోల్డుగోల్డు యుండి, కొద్ది ఖరీదుకే ఎక్కువ గౌరవము.

మా వాతాదారులందరు మా టి.సి. యస్. గోల్డ్ మెటల్ వగలు కొన్ని సంవత్సరాలయిన తరువాత వన్నె కోల్పోకున్నవి, అట్లు లేకుండా చేయుచలసిన దని వ్రాసిన లేఖలను మేము ఈ జీవిత కాల గ్యారంటి రసాలను ప్రచారంలోకి పెట్టుకున్నాము.

ఉంగరము 1-కి రూ. 10-0-0.
ఐ. పి. పాట్టి రూ. 0-10-0.

టి. సి. నాగలింగప్ప అండ్ కో.,
280, వాల్‌టాక్సురోడ్, పి. టి. మద్రాసు,
ఏజంట్లు:—శ్రీ కె. ఎస్. తిమ్మప్పశెట్టిగారు.
గోపూరి బిల్డింగ్సు, బెజవాడ.

విరేచన బద్ధకం

ఉపేక్ష చేయవద్దు

అట్లా చేస్తే

1. అలసట
2. జీవశక్తి సన్నగిలుట
3. ముఖముమీద ముడతలు
4. చర్మముమీద పొక్కులు
5. నోటి దుర్వాసన
6. తలనొప్పి
7. తలదిమ్ము
8. కడుపునొప్పి
9. శరీరతత్వము బలహీనమొందుట
10. ఇంకా యితర జబ్బులకు కారణమగును

విరేచనబద్ధకమును పోగొట్టి దానివల్ల కలుగు యితర జబ్బులను నివారించుటకు మీరు ఆధారపడవలసినది

కాస్టఫీన్ మాత్రమే

అవి తీపిగానుండు చాకోలేట్ వికేచనకారి విళ్లలు

CASTOPHENE

C. 3

కర్పూరారిష్ట

అంటువ్యాధుల రోజులలో కలరా, అజీర్ణానికి ప్రశస్తమైన ఔషధం.

వెల రు. 0-12-0. పోస్టేజి రు. 0-9-0.

కస్తూరి - కల్ప - రసాయనం

కస్తూరికలిసిన ఔషధం.

లైఫస్, లైఫాయిడ్, ఉష్ణము, స్మారకము తప్పుట, మూర్ఛలు మొదలగువాటికి ప్రశస్తమైనది.

వెల రు. 1-8-0. పోస్టేజి రు. 0-9-0.

KAVIRAJ
N. N. SEN & CO., LTD.,
AYURVEDIC CHEMISTS, DRUGGISTS & PHYSICIANS.
18/1&19, Lower Chitpur Road
CALCUTTA.

గాంధి-రాజప్రతినిధి లేఖలు

గాంధిమహాత్ముడికు వేవెలుప్రభువుకు జరిగిన ఉత్తరప్రత్యుత్తరము లీదిగున ప్రకటింపబడినవి:—

గాంధిజీ లేఖ

దిల్లీకేంప్ పంచగని, 15 జులై 44:—

ప్రియమిత్రమా,

న్యూఢిల్లీలో విలేఖరి గెల్డరుద్వారా చెప్పిన నా ప్రకటనలను మీరు చూచియే వుందురు. గెల్డర్, దురుద్దేశంతోనే, నే చెప్పినదానికంటె మించునూ, వాటిని ప్రకటించివుంటారు. అయితే, 1944 జూన్ 17-వ తేదీ నేను వ్రాసిన లేఖలోని విజ్ఞప్తులలో ఒకదానికన్నా మీరు అంగీకరించగలిగేటట్టులో ఇదీ మంచికే వచ్చిందని భావిస్తాను.

భవదీయుడు,
గాంధి.

వేవెలుప్రభువు ప్రత్యుత్తరం

న్యూఢిల్లీ, జులై 22:

ప్రియమైన గాంధిగారూ,

జులై 15 వ తేదీనాటి మీ జాబుకు వందనములు. మీరు గెల్డర్‌గారి కిచ్చిన ప్రకటనలూ, వాటిపై గానించిన వ్యాఖ్యలూ గమనించాను. మీరు ఒక నిర్ణీతమైన, నిర్మాణాత్మకమైన సూచన ఏమైనా చేస్తే, అవి విషయమై ఆలోచించెదనని సేనిదివరలో తెల్పిన విషయాలకు మించి, ఇప్పుడు వేరుగానే నేమీ చెప్పజాలను.

మీ విశ్వసనీయుడు,
వే వెల్.

గాంధిజీ సూచనలు

క్యాంపు పంచగని, జులై 27:

ప్రియమిత్రమా,

22 వ తేదీ మీవుత్తరం నాకు ఆశాభంగం కలగజేసింది. కాని ఆశాభంగకరమైన పరిస్థితులలోకూడా పనిచేయుటానికి నేను అలవాటు పడ్డాను. ఇది నానిర్ణీతమైనసూచన.

యుద్ధం జరుగునంతవరకు, సైనికపరిస్థితులు యథాప్రకారం కొనసాగేటట్టున్నూ, ఆర్థికంగా మాత్రం భారతదేశానికి బలవేమీ తగలకుండా పుండేటట్టున్నూ, ఈ రెండు మరతులకు లోబడి, సత్వర భారతస్వాతంత్ర్య ప్రకటన చేయటానికిన్నీ, కేంద్ర శాసనసభకు బాధ్యత కలిగివుండే జాతీయప్రభుత్వం ఏర్పాటుచేయటానికిన్నీ బ్రిటిష్‌ప్రభుత్వంవారు ఆమోదించేట్టయితే, దేశపరిస్థితులలో మార్పు ఏర్పడినందున 1942 ఆగస్టు తీర్మానానుసారం సమష్టిశాసనోల్లంఘనం కూడదనిన్నీ, యుద్ధప్రయత్నానికి కాంగ్రెసు సంపూర్ణంగా తోడ్పడవలసిందనీ కాంగ్రెసు పక్కింగు కమిటికి సలహాయివ్వటానికి నేను సిద్ధంగావున్నాను. బ్రిటిషుప్రభుత్వమువారు పరిష్కారాన్ని కాంక్షించేయడల ఉత్తరప్రత్యుత్తరాలకు బదులు సమరసమైన మిత్రసంభాషణలు నాగించాలి. కాని, నేను మీచేతుల్లో వున్నాను. గౌరవప్రదమైన పరిష్కారానికి ఏమాత్రం ఆశ వున్నంతసేపూ నేను మీతలుపు తట్టుతూనే వుంటాను. పై విషయాలు వ్రాసినతరువాత ప్రభువులసభలో మన్‌స్టర్ ప్రభువుగా రిచ్చిన ఉపన్యాసాన్ని చూచాను, నాసూచనలకూ ఆయన అందుగూర్చి ఇచ్చిన సంగ్రహానికీ అట్టే తేడా లేదు. ఉభయుల పంక్తనింపులకు అది ప్రాతిపదికగా ఏర్పడవచ్చును.

విశ్వసనీయుడు,
(సం) యం. కె. గాంధి.

వైస్రాయి జవాబు

ప్రియమైన గాంధిగారూ,

27-వ తేదీ మీజాబుకు వందనములు. మీసూచనలు ఏమంటే: (I) కార్యనిర్వాహక సభ్యులకు ఈక్రింది అంశముల గురించి సలహా ఇవ్వడానికి మీరు పూనుకోవడం. (అ) మార్పుచెందిన పరిస్థితులలో 1942 ఆగస్టుతీర్మానంలోగల సమష్టిశాసనోల్లంఘనం జరుప వీలులేదనీ (ఆ) కాంగ్రెస్ యుద్ధనిర్వహణంలో, ఈక్రింది మరతులకు లోబడి, పూర్తి సహకారం ఇవ్వాలనీ, (II) బ్రిటిషుప్రభుత్వం తక్షణం భారతస్వాతంత్ర్యాన్ని ప్రకటించడం, (2) కేంద్రశాసనసభకు బాధ్యతగల జాతీయప్రభుత్వాన్ని స్థాపించడం— యుద్ధకాలంలో సైనిక వ్యవహారాలు ప్రస్తుతం మాదిరే—భారతదేశపై సైనిక ఖర్చు భారంపడకుండా—మాత్రం జరగాలనే మరతుతో (3) భారతసమస్య పరిష్కారం కావాలని బ్రిటిష్ ప్రభుత్వం ఆతురపడుచునే యున్నది. మీరు గావించిన సూచనల నాధారంగా తీసుకొని రాయబారములు సాగించుటకు అవి అంగీకారయోగ్యంగాలేవు. జులై 28 వ తేదీన కామన్స్‌సభలో అమెరికాగారి ప్రకటనవల్ల ఈ విషయం మీరు గ్రహించియుందురు. 1942 లో క్రిప్స్ ప్రతిపాదన లప్పుడు మౌలానా అబుల్ కలాంఆజాద్ గారు గావించిన ప్రతిపాదనలూ మీరు ఇప్పుడు గావించిన ప్రతిపాదన ఇంచుమించు ఒకే మాదిరిగా వున్నాయి అప్పుడు బ్రిటిష్ ప్రభుత్వం ఎందుకు నిరాకరించిందో ఆ కారణాలవల్లనే నేనున్నూ నిరాకరించవలసి వస్తుంది.

నే వివరముల లోనికి పోకుండా, ఆ సమయంలో బ్రిటిషుప్రభుత్వంవారు స్పష్టపరచిన దాని నిక్కడ తెలియజేస్తున్నాను.

(ఏ) భారతజాతీయాంతర్గతమైన ప్రధాన పక్షములు యావత్తూ ఒక రాజ్యాంగాన్ని ఆమోదించేటట్టయితేనూ, బ్రిటిషుప్రభుత్వంతో రాజీ ఏర్పాటులు పరిష్కారం చేసుకునేట్టుంటేనూ, ఈ రెండు మరతులకు లోబడి యుద్ధానంతరం భారతస్వాతంత్ర్య ప్రదానం జరుగుతుంది.

(బి) యుద్ధం ముగియక పూర్వమే రాజ్యాంగ చట్టంలో మార్పుచేయడం అసంభవం. అట్టిమార్పు జరిగితేనే గాని, కేంద్రపభకు బాధ్యత కలిగి వుండెడి జాతీయప్రభుత్వం స్థాపించటానికి వీలులేదు.

భారతదేశంలోని మైనారిటీలయొక్కయు, నిమ్నజాతులయొక్కయూ హక్కులను కాపాడుటయున్నూ, భారత సంస్థానాలపట్ల తమ సంధి బాధ్యతలను హామీ చుటయున్నూ ఈమరతుల ముఖ్యోద్దేశం.

(4) పైమరతుల ననుసరించి, ప్రస్తుత రాజ్యాంగవిధానంక్రిందనే, తాత్కాలిక ప్రభుత్వమును ఏర్పాటుచేయుటలో సహకారం చేయవలసిందని బ్రిటిష్‌ప్రభుత్వం భారతనాయకుల నాహ్వానించింది యుద్ధము ముగిసేవరకూ సైనిక, రక్షణ, బాహ్యశాఖలను ఇతర ప్రభుత్వబాధ్యతలనుండి వేరుచేయడానికి వీలులేదు అని స్పష్టంచేస్తున్నాను. యుద్ధం ముగిసి, కొత్త రాజ్యాంగవిధానం ఏర్పడే అమలులోకి వచ్చేవరకూ, బ్రిటిష్ ప్రభుత్వం, రాజప్రతినిధి అన్నివిషయాలపైనా పూర్తిబాధ్యత కలిగివుండాలి. ఇక యుద్ధవ్యయం విషయమై, బ్రిటిష్ ప్రభుత్వానికి, భారతప్రభుత్వానికి ఒప్పందికయున్నది. ఆర్థిక విషయాలను, తిరిగి చర్చించుటకు ఈ రెండుప్రభుత్వాలలో ఏదైనా ఒక ప్రభుత్వం ఈ సమస్యను లేవదీయాలి.

(5) ఈ పరిస్థితులలో మీరు గావించిన సూచనలపై, చర్చించుట నిరుపయోగం అనేవిషయం స్పష్టమే.

కాని హిందువులు, ముస్లింలు, తదితర అల్పసంఖ్యాకుల నాయకుల సహకారంతో ప్రస్తుతంఅమలులోవున్న రాజ్యాంగ చట్టాన్ని అనుసరించి తాత్కాలికప్రభుత్వం ఏర్పడినట్లయితే, ఎంతైనాసాధించవచ్చు. ఇట్టి తాత్కాలికప్రభుత్వం జయప్రదంగా పనిచేయవలసినంతే, ముందు హిందువులు, ముస్లిములు, తదితర అల్పసంఖ్యాకవర్గాల మధ్య క్రొత్త రాజ్యాంగనిర్మాణ విధానంపై ఏకాభిప్రాయం కలగాలి. ఇది భారతీయులకు సంబంధించిన విషయం. భారతనాయకులు ఒక అంగీకారానికి వచ్చేంతవరకూ ఈ విషయమై నేను ఏమీచేయలేనని కుంటాను. అల్పసంఖ్యాకసమస్యలు సులువైనవి గావని మీకు జ్ఞాపకం చేయనిదు. అవి వాస్తవికమైనవి. సరానం, సమాధానంవల్లనే అవి పరిష్కారం కాగలవు.

(6) యుద్ధం ముగిసి, నూతనరాజ్యాంగం ఏర్పడేవరకు ఈ తాత్కాలిక ప్రభుత్వమే పనిచేస్తుంది. ఈ కాలవ్యవధి ఎంత అనే విషయం, ఈ రాజ్యాంగ విధాన నిర్మాణం విషయమై ఒప్పందికకు కుదురుటకు ఎంతకాలం పడుతుంది అనే విషయంపైన ఆధారపడియుంటుంది. భారతనాయకులు అందుకుగాను సహకారం చేయడానికి అంగీకరించినట్లనే ఈ నూతనరాజ్యాంగం విషయమై ఎందుకు పని ప్రారంభించకూడదో నాకు కారణం కన్పించడంలేదు. నూతన రాజ్యాంగ నిర్మాణవిధానం గురించి వారొక అంగీకారానికి వస్తే యుద్ధం అయినతరువాత ఆఖరుగడ్డగూటికు రావడానికి, బ్రిటిష్ ప్రభుత్వంతో ఒప్పందికకు రావడానికి, అవసర కాలయాపనలేకుండా పోయుది. అక్కడికూడా భారతఅంతా నాయకులపైనే వుంది.

భవదీయ విశ్వాసుడు,
వే వెల్.

19-8-44 ఫ్యాక్టరీ: తిరుచినాపల్లి. Tel: "VENKATESA"

ఒరిజినల్ వెంకటేశ డైమండ్లు

(మంచి కాంతి గలవి)

రిజిస్టర్డు ట్రేడ్‌మార్కు

ఒరిజినల్ బేబీ స్పెషల్ డైమండ్లు

(నాణ్యమునకు హామీకలదు)

షరాపు వర్తకులపద్ద ప్రతిచోటను దొరకును.
రాళ్లుచేసినగలు ఆర్డరుకు చేసి యివ్వబడును.

ప్రొప్రయిటరు: పి. నంబినాయుడు,
షరాపుమర్చంటు, బిగ్‌బజారు, తిరుచినాపల్లి.

మదరాసు రేడియో

ఆగస్టు 19 శనివారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 7.30 స్వాగతం. 7.40 వసుంధర. 8.0 అరియకుడి రామానుజ అయ్యంగారు. 8.15 ఇంగ్లీషులో వార్తలు. 8.30 పి. లక్ష్మీపతినాయుడు. 1.9 పిల్లలకు (అరవంలో) 1.30 ఇంగ్లీషులో వార్తలు. 1.40 రికార్డుల సంగీతం. 2.10 పి.అర్. లక్ష్మీపతినాయుడు. 2.30 రికార్డుల సంగీతం. 3.0 పి. హెచ్. వి. కామేశ్వరశర్మ. 4.30 పిల్లలకు (ఇంగ్లీషులో) 5.0 టీపైదువుశరంగీతం 5.30 ఎస్. నరసింహులు. 6.0 వాణిజ్యవార్తలు. 6.30 ఇంగ్లీషులో వార్తలు. 7.0 టి. వి. కృష్ణమూర్తి. 7.30 అరవంలో వార్తలు. 7.45 కె. ఎస్. నారాయణఅయ్యరు. 8.30 ఇంగ్లీషులో వార్తలు. 9.40 వి. వి.సి. వార్తలు. 10.0 ఎస్. నరసింహులు.

మదరాసు 2. ఉ॥7.40 తెలుగులోవార్తలు. 7.50 పి. రాజరత్నం. మ॥ 2.0 వీణ నిలయ విద్వాంసుడు. 2.5 తెలుగులో వార్తలు. 7.25 తెలుగులో వార్తలు.

మదరాసు ధరలు

మదరాసు, ఆగస్టు 18:

వేరుశెనగ: (531 పౌ॥ కా॥ 1 కి ఎక్కువోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషీన్‌వన్ డిటా ఆ పీ మ పెం 71-0-0 వేరుశెనగనూనె (ఇంగ్లీషు కాంది 500 పౌనుగంది) 1 కి పెద్దరకం 165-0-0 ఎక్కువోస్తా పేర్పులాట్టు కోరహా 167-0-0 168-0-0 పెం కాయమానె 38 పౌనుగంధబ్బా 1 కి 18-6-9 కొబ్బరి కాయలు (సిలోను రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండో రకం కొరదాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ దరెపరి) ఎక్కువోస్తా పెద్దరకం ఇంగ్లీషు కాంది 500 పౌనుగంది 11 వ రకం 195-0-0

నూలు ధరలు

మదురమిల్లు:— 20 నెం. బాదితెరంగు (10 పౌ) రూ. 13-14-0. 40 నెం. బాదితెరంగు (5 పౌ) 18-11-0. 60 నెం. బాదితెరంగు (5 పౌ) 18-7-6. 80 నెం. బాదితెరంగు (5పౌ) 25-8-0. కొయంబత్తూరు మిల్సు:. నెం. 20½ రంబోడియా (10 పౌ) 13-15-0. 40 నెం. కామచేసు (10 పౌ) 20-0-0. 40 నెం. ఇతరరకాలు (10 పౌ) 20-0-0. 60 నెం. కోరాని మొదటిరకం (5 పౌ) 18-7-6. 60 నెం. కాచ్చిని (5 పౌ) 18-7-6. 80 నెం. ఇతర రకాలు (5 పౌ) 25-8-0. 100 నెం. ఇతర రకాలు (5 పౌ) రూ. 37-6-6.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, ఆగస్టు 17:

న్యూయార్కు ప్రత్తి: అక్టోబరు 21 67/21.69; డిసెంబరు 21.51/21.52 జనవరి 21 43 / 21.43 మార్చి 21.30 / 21.30 మే 21.10/21.10 జులై 20.84/20 84 యిడ్లింగ్ బోరు 22-44

అక్టోబరు	(గరిష్ఠధర)	21.71
	(కనిష్ఠధర)	21.55

అక్టోబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం పెం	21.60
విన్న ,,	21.36
నేటి ముగింపు పెం	21.69
విన్న ,,	21 49

దోమతెరలు

శ్రేష్ఠమైన పెద్దది అట్టిక బోను దోమతెరలు. నాలుగు మూలలలో బాగా మూయబడినవి. చాల కాలము మన్నును.

పొడవు.	వెడల్పు.	ఎత్తు.	ధర.	మేలురకం.
6'	3½'	3½'	రు 4-8	రు 5-8
6'	4'	4'	రు 5-4	రు 6-8
6½'	4½'	4½'	రు 5-12	రు 7-4
7'	5'	5'	రు 6-8	రు 8-4
7½'	6'	6'	రు 7-12	రు 9-8

పార్సెలింగు పోస్టేజి రు. 1-4. పి. నూరు పోయిరెండైన ఒకేసారి కిరాయిపోస్టేజి ఒకటి.

GREAT NATIONAL STORE,
1/1-A, Raj Narain Biswas Lane, Calcutta.
(A. P.)

కుష్ఠు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు. గ్యారంటి చికిత్స: క్యాటలాగు ఉచితము

జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో (రిజిష్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.



నాణ్యమే యెప్పుడు ప్రధానమైనది

టోష్ టీ

ఏజంట్లు:—దాల్మియా ట్రేడింగ్ యేజన్సీ,
23, వైనియప్పనాయక్ వీధి, మద్రాసు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.

"ఇండియాలో గొప్ప భారతీయ జాయింటు స్టాక్ బ్యాంకు" (స్థాపితము:—1911 డిశెంబరు)

అనుమతింపబడిన మూలధనం	రు 3,50,00,000	చెల్లించిన మూలధనం	రు 1,68,13,200
వసూలుచేసిన మూలధనం	రు 3,36,26,400	రిజర్వు, తదితర నిధులు	రు 1,48,32,000

డి 31-12-43 వరకు డిపాజిట్లు మొత్తం రూ. 81 కోట్లకుపైగా

హెడ్డాఫీసు: మహాత్మాగాంధీరోడ్డు, ఫోర్టు, బొంబాయి.

ఇండియాలో అంకితం 230కిపైగా బ్రాంచీలు, సేఫ్‌టీ అరలు గలవు. మానేజింగు డైరెక్టరు: హెచ్. పి. వాడ్వెన్, బి. ఏ. దక్షిణ ఇండియా బ్రాంచీలు:-అడోని, అల్లెప్పి, బెంగుళూరు, బెజవాడ, కాబ్రిన్, కోయంబత్తూరు, డోన్ (బ్రోకాదాలం), ఎర్నాకులం, గుంతకల్, కోయిల్ పట్టి, కర్నూలు, నుజాను, మధుర, నంద్యాల, నాలిరోడ్, పాల్లిచ్చి, సేలం, తిరుప్పూరు, ట్రిచూరు, తూత్తుకుడి, ఉడమలపేట, వరుసువనార్, తిరువల్లీలి, కడప, యిరోడ్డు, తాడేపల్లి, రాజమండ్రి, తిరుచినాపల్లి, ఏలూరు, గుంటూరు, కాకినాడ, దిండిగల్, కరూర్, పంచకోణం, రాజపాలయం. లండన్ ఏజంటులు:-బార్క్లేస్ బ్యాంక్ లిం. మెనర్సు మిడ్‌లాండ్ బ్యాంక్ లిం. న్యూయార్కు ఏజెంటు:-ది గ్యారంటీ ట్రస్టు కం. అఫ్ న్యూయార్కు.

అన్నివిధములగు బ్యాంకు వ్యాపారములు చేయబడును మరతులకువ్రాసి తెలిసికొనుడు.

కోలా బహుమతి నెంబర్లు

హిందూదేశపు సుప్రసిద్ధ హైర్ టానిక్ అయిన "కోలా"ను వాడుకుంటూ వారి కేశలావణ్యమును పెంపొందించుకునే ప్రతివారు వారి ఖాళీ పెట్టెలను జాగ్రత్త పరుచుకొని బహుమతి నెంబర్లుకోసరం ఎదురుచూస్తుంటారు. అట్టి మా అభిమానులందరికీ మేము తెలియపరుచునదేమన ఈక్రింది పదినెంబరుతో వారు దాచి భద్రపరిచి వుంచిన కోలా పెట్టెల మీద నెంబర్లతో పోల్చిచూచుకొని నెంబర్లు సరిపోయిన పెట్టె లేక పెట్టెలను ఈక్రింది చిరునామాకు రిజిష్టరు పోస్టు ద్వారా పంపి, పెట్టె 1-కి రు 50/- లు చొప్పున వారి బహుమతులను వెంటనే మనియార్డరుద్వారా చెల్పించుకోగలరు. మరొక పదినెంబర్లు 1944 డిసెంబరు అఖరున ప్రకటించబడును. దయవుంచి మీ 'కోలా' ఖాళీపెట్టెలను పోనియ్యకండ్రు.

నెంబర్లు—02209. 04865. 04168. 03800. 03415. 05027. 05927. 05367. 05111. 05869.

ఇట్లు,
మీ అత్యంతప్రియ 'కోలా' నిర్మాతలు.

ది విజయా ట్రేడింగ్ కో (రిజిస్టర్డు) బెజవాడ.

టెలిగ్రాము: "జ్యోతి" తిరుచ్చినాపల్లి. రిజిష్టర్డు నెం. 4780

జ్యోతి స్పెషల్ & సన్‌బ్రైట్

పృజ్రములు



మా ప్రత్యేక తయారీలు.

ప్రతి అక్షరము గమనింపబడును

అన్నిటిలో సరాసరి అంగళ్లలో దొరకును

తయారుచేయువారు: K. అళగియ మనవాళన్ శెట్టి & కో.,
జ్యాయలర్సు — తిరుచినాపల్లి.

స్త్రీకి సంతానం సహజమైనకోరిక



ఇండియాలో ఒక్కరికీ ఫాసిజం అంటే సరిపడదు. ఇండియాకు స్వాతంత్ర్యం కావాలేగాని జపానువారి నియంతృత్వంవంటిది అక్కరలేదు. జపానులో మిలిటరీవారి నియంతృత్వం ఒకటి, పెద్ద వ్యాపారస్థుల నియంతృత్వం ఒకటి కూడ ఉన్నవి. అక్కడ ఈ నియంతలే రాజ్యము. అటువంటి వారు మనకు స్వాతంత్ర్యం ఇస్తామనడమేమిటి? అసత్యము, నవ్వుతాలు. మనకు జపానువండి ఎట్టి సహాయము అక్కరలేదు.

విజయముద్వారా స్వాతంత్ర్యము

AAA 1012.TG

8 వ వారము! ★ స్టార్ ★ 18-8-44 తేది శుక్రవారం నుండి

రోజూ 2 ఆటలు: సా॥ 6-30: రా॥ 9-30 గంటలకు.
శని, ఆది, మంగళవారాల్లో మ్యాటిని మ॥ 3-15 గంటలకు.

★ భారతి దేవి ★
★ అపిత్ బరన్ ★
★ నవాబ్ ★

నటించిన న్యూ థియేటర్సువారి సంగీతమయ హాస్యచిత్రము

* వాపస్ *

డైరెక్టర్: హేమచందర్. మ్యూజిక్ డైరెక్టర్: ఆర్. సి. బోరల్.

ఆరంభమునుండి చివరవరకు మిమ్ముల నానందడోలికల నూగించు చిత్రరాజము.
సంగీతమయ హాస్యచిత్రము లన్నిటికి శిరోభూషణమువంటి చిత్రము.

నటీనటులు:
- దేవికారాణి
- జైరాజ్
- షా నవాజ్
  మీ అభిమాన జంట
- ముంతాజ్ ఆలి
- సూరయ్య

బాంబే టాకీస్‌వారు తయారుచేసిన అపూర్వ చిత్రరాజము.

అపూర్వ నటీనట సమ్మేళనము.

హమారి - బాత్

సంగీత చిత్రము.

త్వరలో విడుదల కానున్నది! స్టార్ (మద్రాసు)

ప్రకటన.

సినిమా ప్రదర్శకులందరికి సంతోషపూర్వకముగ తెలియజేయునదేమనగా,

బాంబే టాకీస్ లిమిటెడ్

వారి చిత్రము లన్నిటికి స్వదేశసంస్థానములతో సహా దక్షిణ యిండియా కంతటికినీ, సిలోనుకును మేము సోల్ డిస్ట్రిబ్యూటర్సుగా నియమింపబడియున్నాము.

మేము వారి బ్రహ్మాండమయిన ప్రప్రథమ సాంఘిక చిత్రము

జవార్ - భాటా

(Tide & Ebb)

సమర్పించుచున్నాము.

డైరెక్షన్: అమియా చక్రవర్తి (బంధన్ పేరుగల)

బుకింగుకు:—

ఈస్టరన్ పిక్చర్సు,
92, పాండి బజార్,
త్యాగరాయనగరు, మద్రాసు.

డైరెక్టరు: వై. వి. రావు.

కవి: బలిజేపల్లి.

తాసిల్దార్‌సంసారం

సుఖంగా సాగుతూవుంది

కాని

రజనమ్మగారు

అందులో ప్రవేశించినప్పిమ్మట

ఏమైనది?

శ్రీ జగదీశ్ ఫిలిమ్సువారి

తాసిల్దార్ లో చూడండి.

డిస్ట్రిబ్యూటర్లు:—శ్రీ జగదీశ్ ఫిలిమ్సు, కీల్పాకు, మద్రాసు.
దక్కన్ ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్లు.
బెజవాడ, హైదరాబాదు.
జయశంకర్ ఫిలిమ్సు కార్పొరేషన్ లిమిటెడ్, బెంగుళూరు సిటీ.

ఆంధ్రరాష్ట్ర ఉత్పత్తిదార్లసభ

గాంధీజీవద్దకు రైతుల రాయబారం

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ అత్యవసర సమావేశనిర్ణయం

తెనాలి, ఆగస్టు 15: ప్రస్తుత ధాన్యనేకరణ విధానాన్ని ఖండించి దానికి సవరింపులను సూచించుటకై త్వరలో ఆంధ్రరాష్ట్ర ధాన్యం ఉత్పత్తిదార్ల సభను సమావేశపరచవలెననీ, మహాత్మగా ధివద్దకు ఒక రాయబారాన్ని పంపవలెననీ, నిన్న మధ్యాహ్నం శ్రీ గొర్రెగాటి వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతన జరిగిన ఆం. రా. రైతుసంఘ (రిజిస్టర్డు) అత్యవసర సమావేశంలో తీర్మానించడమైనది. శ్రీమతి భారతీదేవరంగా, శ్రీ మునగూరి సుందరరామిరెడ్డిగారలు ప్రత్యేకంగా ఆహ్వానితులై సభకు వచ్చివుండిరి.

కర్నూలులో గింజలు కర్నూలులోనే ఖండాలన్నట్లు సూచించిన ఇటీవలి ప్రభుత్వపు వుత్తర్వును తీవ్రంగా నిరసించిన తీర్మానరూపంగా ఏకగ్రీవంగా ఆమోదించిరి.

166 పౌనులు ధాన్యం బస్తా 13 రు 12లు కనీసధర (యింటిదగ్గర) గా నిర్ణయించాలి రిక్విజిషనుచేసిన ధాన్యానికి ఆ ధరనే పర్చేసింగు ఉద్యోగస్తులు రైతుయిటి వద్ద యివ్వాలని స్పష్టంగా వుత్తర్వులు జారీచెయ్యాలి. దడ్లు యివ్వడమా వద్దకు బరులు బియ్యంయివ్వడమా అనే విషయంలో తుది నిర్ణయం రైతుకియ్యాలి. జోనల్ పద్ధతి రద్దు చెయ్యాలి. మిల్లులో బియ్యం కొటావేసి కొటాలతోనే ధాన్యం గూడ కొటావియ్యాలి. రష్ట్రమంతటా ఒకే రకమైన కొలమానములను తూనికలను ప్రవేశపెట్టాలి రైతులధాన్యం కొటులేక పురిగద్దనే చూచుకొని అక్కడి ధర నిర్ణయించాలి గాని, మిల్లులకు తోలిన తర్వాత తాలుతరక సెపంతో కోతపెట్టకుండా చూడాలి. వివిధ వ్యాపార కేంద్రాలలోను ప్రభుత్వధాన్యం మిల్లులను కమాండీరుచేసి కో ఆపరేటివు మార్కెటింగు ఫెడరేషన్ లాంటి సంస్థలకు (వుత్పత్తిదారుల) ఆధీనంలో వుండాలి. వాటి ద్వారా తరుపుదల ప్రదేశాలకు బియ్యం సప్లయిచేయించి తద్వారా బ్లాకుమార్కెటు రూపు మాపాలి.

రష్ట్రమంతటా 166 పౌనుల బస్తా ధాన్యానికి 0-6-0 కు మించకుండా మిల్లింగుచార్జీ నిర్ణయించాలి 'ఆ రేటుకు అన్ని మిల్లులు మిల్లుచేసేలాగు చేయాలి. రిక్విజిషనుకు సంబంధించిన రూల్సును ప్రతి గ్రామకచ్చేరీలోను ప్రకటించాలి. రిక్విజిషను నోటీసు యివ్వకుండానే ఎక్విజిషనుచేసి ధర తగ్గించకుండా ముందురిక్విజిషను నోటీసు యిచ్చిన 15 రోజుల తరువాత ఎక్విజిషన్ చేసేలాగు స్పష్టంగా వుత్తర్వులు జారీ చెయ్యాలి. పట్టాలు, నాగటికర్రలు, మొదలైన వ్యవసాయ పనిముట్లు ఎరువులు వగైరాలను కంట్రోలు ధరలకు సహకారసంస్థ లద్వారా సప్లయి చెయ్యాలి. ధాన్యం రిక్విజిషను సందర్భంలో పర్చేజింగు ఉద్యోగస్తులు రైతుకుటుంబంలో మనిషి ఒకటికి 9 బస్తాల ధాన్యం తింటికి, వ్యవసాయ ఖర్చులక్రింద యకరం ఒకటికి 5 బస్తాలు మినహాయించి మిగతా ధాన్యాన్ని మాత్రమే రిక్విజిషను చేయాలని వుత్తర్వులు జారీచెయ్యాలి. ఈ రిక్విజిషన్ సందర్భములో ఆ గ్రామంలోవున్న జనాభా పండినపంట తేల్చి, ఆ గ్రామ అవసరాలకుపోను మిగిలిన ధాన్యాన్ని రిక్విజిషను చెయ్యాలి. 5 యకరాలు అంతకు లోబడిన ధాన్యాలను రిక్విజిషను చేయగూడదు.

గుంటూరు జిల్లాలో ఫలావ గ్రామాల తాలుకధాన్యం ఫలానామిల్లుకే అమ్మవలెననే పద్ధతి రైతులకు నష్టదాయకమని తెలియజేయబడినది. సీల్ సప్లయిస్ కమిషనర్ బస్తా 1-కి రు. 11 1-0 నిర్ణయించి నప్పటికీ పర్చేజింగ్ ఉద్యోగులు రు. 9-8-0 యివ్వడం అన్యాయం; తాము నిర్ణయించిన ఫ్యాక్టరీలకు రైతులు 8 రోజుల లోగా ధాన్యం పంపలేదనే మిషచూపిన ఈ రేటును విధించడం సబబుకాదని సభవారు సూచించిరి. మిల్లయజమానుల దయాదాక్షిణ్యములకు రైతులను ఉద్యోగులు వదలివేయడం శోచనీయమని రి. రైతులంతా బస్తా 1-కి రు. 12-0-0 ధర నిర్ణయం కావాలని ఆందోళనచేస్తూ వుండగా రు 11-0-0 వుండాలని ప్రచారంచేసే రైతుసంఘ విద్రోహులను కమ్యూనిస్టుల జైఖరిని ఖండించడమైనది.

గుంటూరుజిల్లా బోర్డు

గుంటూరు, ఆగస్టు 15: గుంటూరు జిల్లా బోర్డు ప్రథమ సమావేశం నేడు 11 గంటలకు బోర్డుభవనంలో శ్రీ పి. వి. కృష్ణయ్య చౌదరిగారి అధ్యక్షతన సమావేశమైనది. ఎలిమెంటరీ విద్య కార్యనిమిత్తై 41,000 రూపాయలు లోటుగా వున్నది గనుక విద్యార్థిస్తు 10 పైసాలనుండి 12 పైసాలకరకు హెచ్చించవలెనని అధ్యక్షుల సూచనను సభ్యులు ఆమోదించారు అదిఆంధ్ర విద్యార్థులకు సంగీతాల సంగతి కొంత సేపు చర్చ జరిగినది. ప్రస్తుతం బోర్డుస్థితి బాగులేదనీ, చాతలనే అర్థజీతము లిప్పించమ ఏర్పాట్లు జరుగునని అధ్యక్షులు సూచించిరి. సభానంతరం అధ్యక్షులు సభ్యులందరికీ విందుచేసిరి.

రెండవ రంగం

1-వ పేజీ తరువాయి

65 మైళ్లలో వున్నది. పారిస్‌నగరంకంటే కూడా ఆర్లీన్స్ పట్టణానికి అధిక మిలిటరీ ప్రాధాన్యం వున్నదని కొంతమంది జర్మన్ మిలిటరీ వ్యాఖ్యాతలు అభిప్రాయపడుతున్నారు. పారిస్‌నగరంపైకి అమెరికన్ సేనలు ఇంత అద్భుత పురోగమనాన్ని సాగిస్తున్నప్పటికీ వార్తలు మిత్రరాజ్య అధికారవర్గాల ద్వారా యింకా ధృవపడలేదు.

పారిస్‌నగర సమీపంలో ఆర్నాట్టువద్ద భయంకరమైన యుద్ధాలు జరుగుతున్నవని జర్మన్ హైకమాండ్ ప్రకటన. సెయింట్ ఆర్నాట్టుపట్టణం పారిస్ - షార్ట్రెస్ రహదారిపై వున్నది. షార్ట్రెస్‌లో ప్రవేశించిన అమెరికన్ తృతీయసైన్య అగ్రదళాలు ప్యారిస్‌ను సమీపిస్తున్నవి.

షార్ట్రెస్‌ను పట్టుకొని డ్రూ పట్టణం చేరిన అమెరికన్ సేనలు 'ఈయర్' నదిపై బ్రిడ్జిహెడ్‌ను ఏర్పాటుచేసుకొన్నవని నార్మండీలో బ్రిటిషు సేనలతోవున్న రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. షార్ట్రెస్‌కు తూర్పుగావున్న ఆనే నదినికూడా అమెరికనులు దాటారు.

షార్ట్రెస్‌కు దక్షిణంగా 87 మైళ్లలో వున్న ఛాటూడన్, సెయింట్ కాలే, (ఆర్లీన్స్‌కు 52 మైళ్లు పశ్చిమంగా) అనే పట్టణాలను అమెరికనులు వశపరచుకున్నారు.

కెనడియన్ సేనలు ఫలెయిసీని ఆక్రమించుకున్నవని రాయిటర్ ప్రత్యేక విలేఖరి ప్రకటిస్తున్నాడు. ఫలెయిసీ పట్టుకున్న కెనడియనులు పోలిష్ కవచదళాలను కలుసుకున్నవి. వీరుభయులుకలసి ఫలెయిసీకి 10 మైళ్లు ఆగ్నేయంగావున్న ట్రన్‌పైకి పురోగమిస్తున్నారు. ఇదిరోడ్డు కూలి. ట్రన్‌కు ఉత్తరంగా రెండుమైళ్ల లోవున్న మాంట్రెల్ లాకాచీలో ప్రసుతం యుద్ధం సాగుతున్నది. ఫలెయిసీకి దక్షిణంగా జర్మనుల పలాయన మార్గం వెడల్పు 4 మైళ్లకు తగ్గిపోయింది. ఇక్కడ జర్మనుల పరిస్థితి ఘోరంగావున్నదని ఒక మిత్రపైనికోద్యోగి తెలుపుతున్నాడు. కేన్‌కు తూర్పుగా ఏడుమైళ్లలోవున్న టూర్న్ పట్టణం మిత్రసేనలవశమైంది

ఆర్జెంటాన్‌వద్ద జర్మన్ ప్రతిఘటన ఎక్కువవుతున్నది.

ఫలెయిసీ ప్రాంతంలో అమెరికనుల డాంఫ్రంట్‌నుంచి ఉత్తర వాయవ్యదిశలగా పురోగమిస్తున్నారు. గెర్ - డాంఫ్రంట్ రహస్తా వాయవ్యంగా కొన్ని స్థానాక విజయాలు చేశారనిని. డాంఫ్రంట్‌కు వాయవ్యంగా నాల్గుమైళ్ళలోవున్న లీమెన్సిల్ డి బ్రూయిలీని మిత్రసేనలు చేరినది.

సీన్, లోయిర్ నదులమధ్య ప్రాంతంలో టాంక్, విమానదళాలు ఎడతెరిపిలేకుండా కృషిచేస్తున్నవని జర్మన్ ప్రకటన.

షార్ట్రెస్‌పట్టణపరిధులలో భయంకరమైన యుద్ధం జరిగిందనీ, అమెరికనులు గతరాత్రి పట్టణంలో ప్రవేశించారనీ రాయిటర్ విలేఖరి ప్రకటన. ఈయర్‌నది షార్ట్రెస్‌ను పరిపేష్టించి వుంటుంది.

విశాలరంగంలో డైప్పనదిని నేరిన బ్రిటిష్ కెనడియన్ సేనలు ఫలెయిసీకి ఈశాన్యంగా పారిపోతున్న జర్మనులను వెంటబడి తరుముతున్నవి.

ఫలెయిసీకి ఉత్తరంగా వున్న ఒక స్థానం మొదలు ఇంగ్లీష్‌ఛానెల్ తీరం వరకు 30 మైళ్ల రంగంలో జర్మన్ పైన్యం కొత్త తిరోగమనం సాగిస్తున్నదని కొలంబియా బ్రాడ్‌కాస్టింగ్ ప్రతినిధి బిల్ డౌన్స్ నార్మండీనుంచి ప్రకటిస్తున్నాడు.

ఉండివుండి పారిస్‌నగరంలో మిత్రఫిరంగులమోత వినవస్తున్నదని జర్మన్ విదేశవార్తాసంస్థ తెలియజేస్తున్నది. ఫ్రెంచి రాజధాని పైఖరి మారిపోయిందట. పారిస్ సేను యుద్ధరంగనగరంగా కనిపిస్తున్నది. ప్రశాంతంగా వుండవలసిందని నగరవాసులకు జర్మనులు హెచ్చరికచేశారు. కొత్త పోలీసు ఉద్యోగిని నియమించిన కారణంవల్ల పోలీసులు సమ్మెకట్టారని కూడా తెలుస్తున్నది. కాండీ ప్రాంతంలో మిత్రసేనలు రెండు న్నర మైళ్లు పురోగమించినవి.

ఫ్లోరెన్స్‌కు దక్షిణంగా బ్రిటిష్, అమెరికను గస్తీదళాల కలయిక జరిగిందని "సుప్రీమ్" కార్యాలయ ప్రకటన. మిత్రఅగ్రదళాలు ఫ్లోరెన్స్‌ను చేరినది. జులినీ ప్రాంతంలో శత్రుసైన్యపు కార్యక్రమం సాగిపోతున్నది బ్రిటనీలో డెన్నార్ట్ పూర్తిగా మిత్రవశమైంది. సెయింట్ మాలోవద్ద ఒక మూల జర్మను ప్రతిఘటన సాగుతున్నది.

ఫ్రాన్సు యుద్ధమనంలో రానున్న 10 రోజులు అతిప్రధానమైనవనీ, ఫలితాన్ని తేల్చేవైపుటనీ ఒక మిత్రపైనికోద్యోగి తెలుపుతున్నాడు జర్మను సైన్యం పూర్తిగా చెల్లాచెదరైపోయిందట.

మిత్రసేనల పురోగమను అత్యద్భుతంగా సాగుతున్నందువల్ల ఫ్రాన్సు భవిష్యత్తు తేలిపోయే ఘడియలు సమీపిస్తున్నదని "సుప్రీమ్" కార్యాలయ ప్రకటన అమెరికన్ సేనలు ట్రూ పట్టణాన్ని చేరినవి. ఈ సేనలు సీన్‌నదిపైవున్న మంటిన్-గాలి కోర్టుకు 22 మైళ్లలోవున్నది ఉత్తర, దక్షిణదిశలగా పురోగమిస్తున్న మిత్రసేనలు ఇక్కడ కలుసుకున్నట్లయితే ఫలెయిసీ చుట్టూ ఏర్పడినదాని కంటే పెద్దచక్రబంధ ప్రమాదం ఏర్పడవచ్చు.

ఉద్యోగుల మార్పులు

శ్రీ వేపా లక్ష్మణరావుగారు, రేడియో ఇంజనీరు ఆగస్టు 7 నుండి సెలలోజులు సెలకొనంగబడిరి.

ఈ వారపు చిత్రాలు

(మద్రాసులో)

క్రౌన్, సాగర్ } "దాని అపరంజి"
గెయిటి—"ఉత్తమి"
పారగన్—"ప్రాంబాజై"
బ్రాడ్వే—"జగదల ప్రతాపన్"
కినిమా సెంట్రల్—"శశిరేఖల"
సెలెక్టు—"రామరాజ్య"
స్టార్—"వాపస్"
సన్—"జమీందార్"
వెల్లింగ్టన్—"రాజా"
ప్రభాత్—"రాంశాస్త్రి"
కాసినో—Girl Crazy
న్యూ ఎల్‌ఫిన్‌స్టన్ — Tarzan's Desert Mystery
మినర్వా—Sargeant York
రాక్సి—Destroyer
న్యూగ్లోబ్—Much Tooshy
వెస్టెండ్—The Hard Way
సరస్వతి-Adventures of Captain Marvel

నోటీసు

సోంపేట డి॥ ము॥ కోర్టులో
O. S 84/44

వాది:—గుద్ది భీమయ్య.
ప్రతివాది:—చొక్కల పాపయ్య.

ఈ నెంబరు ప్రతివాది, వాదిపేర వ్రాయించియిచ్చిన 22-9-1937 తేదిగల అ॥ తనఖావస్తావేజు అసలు నృగ్గుల రు 63-10-2లు రాబట్టేనిమిత్తం వాదిదావా దాఖలుజేసినాడు. ప్రతివాదికి నోటీసునిమిత్తము 30-8 44 తేదికి వాయిదా అయివున్నది. ఆ నాడుయేమైనా ఆక్షేపణ యున్నయెడల హాజరై తెలియచేసుకోవలెను.

సోంపేట 15 8-44 } ఖజానా వెంకటరావు, వాది తరపు క్లీనరు.

WANTED

WANTED TWO SKILLED Binders and one Ruling man for the U. L. C. M. Power Press Guntur on a salary scale of Rs. 15-1-25 plus dearness allowance. Applications should reach the Superintendent before 25th August, stating qualifications, age and service etc. Salary will be paid according to service.

నేటినుండి మూడవ వారం

"రాజా" (హిందీ)

ప్రతిమాదాస్‌గుప్త, కిశోర్‌సాహు నటించిన చిత్రం.

మౌంట్ రోడ్ వెల్లింగ్టన్ ఫోన్, 2394.

ఆఖరు 29 వ వారము

18—8—44 శుక్రవారంనుండి

సెలెక్టులో

శని, ఆదివారములు 3 ఆటలు.
ఇతరరోజుల్లో 2 ఆటలు: సా॥ 6-15; 9-30 రు
22 తేదీ మంగళవారం యెక్స్‌ట్రా మ్యాటినీ.

ప్రకాశ్ వారి

రాం-రాజ్య

రాదోవు శుక్రవారం 25 వ తేదీనుండి

రంజిత్‌వారి తాన్‌సేన్

పైగాల్ & కుర్షిద్ నటించినది.

హార్డువేర్ & మెటల్ యిండస్ట్రీస్ కంపెనీ,

HAUZ QAZI DELHI. 30, Clive St., Calcutta.

ఐరన్ టవర్ & పాడ్‌బోల్టు, ఆల్‌డ్రాప్సు, | కీళ్లు, గొలుసులు, న్యూట్రి డ్రైవర్లు, సుత్తెలు, రెంచీలు, | స్పానర్లు, వైసులు, ఊలులు, | ప్లెయిన్ ఐరన్‌లు, హాక్‌పా బ్లేడ్లు, ఐరన్ గ్లడ్ పైప్‌ఫిట్టింగులు.

అన్నిరకాల కట్టడపు పరికరములు, పనిముట్లు సప్లయిచేయబడును.

వివరములకు వ్రాసి కనుగొనవచ్చును.

"స్టార్ రంగూన్ డైమండ్లు"

ఇతర డైమండ్లకంటె మేలైనవి.

ఏ. సుబ్బరాయులుచెట్టి,
షరాఫ్ మర్చంట్.
బిగ్ బజార్ స్ట్రీట్, తిరుచినాపల్లి.
షరాపు లందరివద్ద దొరకును.

మద్రాసు వెల్లింగ్టన్‌లో రాబోవు మార్పు

* కానూన్ *

KARADAR PRODUCTIONS

నటీనటులు:

మెహతాబ్, ఉల్లాస్, సాహు మోడక్, నిర్మల, జాగీర్దార్, ఏ. షా మొదలైనవారు.

61 యేండ్ల ముసలిమొగుడు.....16 యేండ్ల పడుచు పెండ్లాం కథ.

త్వరలో విడుదల కానున్న కేంద్రములు

సరస్వతి-బెజవాడ, న్యూ అపేరా-మైసూరు, బాలాజి-మెంగుళూరు

కపూర్ చంద్ రిలీజు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thambu Chetty Street, G. T., Madras.